ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 24, జూన్ 2024 16 పేజీలు



# నేతలకు తలొగ్గిన ఖాకీలకు తగిన శిక్ష...!



**అంతులేని ఖాకీల ఆగడాలు**

**భయం భీతితో ప్రజానీకం**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: నేర స్వభావులే పాలకులైతే... చేతులకంటిన మానవ రక్తపు మరకలతో ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి నేతల అడుగులకు మడుగులొత్తి తప్పుడు కేసులతో సమాజాన్ని భయపెట్టాలనుకునే ఖాకీలకు మల్టీజోన్-1 ఐజి రంగనాథ్ ఆశాఖకు ఊహించని షాక్ ఇచ్చారు. దీంతో జిల్లాలోని పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ప్రధానంగా జిల్లాలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్న ఇంతటి స్థాయిలో ఆరాచకాలు, అణచివేతలు, అభద్రత అకృత్యాలు ఆక్రందనలు ఏనాడు ఈ స్థాయిలో జరగలేదని విమర్శలు ఉన్నాయి. ప్రధానగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో గత ఐదేళ్లలో నియంతృత్వ పాలన సాగిందనే విమర్శలు పోలీస్ శాఖపై వెల్లువెత్తుతున్నాయి.

మధ్యపేజీలో...

# సంవత్సరంలోపే అన్ని సమస్యలకు పరిష్కారం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

16వ పేజీలో...



2వ పేజీలో...

## మూగబోయిన కంచుమేళం-కంచుతాళం

పద్మశ్రీ సకిని రామచంద్రయ్య మృతి

ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర మంత్రులు

పద్మశ్రీ సకిని మృతిపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాయం, మాజీ ఎమ్మెల్యేలు






# మూగబోయిన కంచుమేళం-కంచుతాళం





**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 :**
ఆదివాసీ సాంస్కృతికి ప్రతీకగా నిలిచిన కంచుమేళం-కంచుతాళంలో నిష్ణాతునిగా యావత్ ఆదివాసీ జాతి, భారతప్రభుత్వం పద్మశ్రీతో గౌరవించుకున్న సకిని రామచంద్రయ్య (65) ఆదివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మండలం, బావికూనవరం గ్రామంలోని తన స్వగృహంలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. సకిని రామచంద్రయ్య మృతితో ఆదివాసీ కంచుమేళం-కంచుతాళం మూగబోయినట్లయ్యింది. సమ్మక్క-సారక్క జాతరలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్దలతో ఆదివాసీలు నిర్వహించుకునే సందర్భానికి సకిని రామచంద్రయ్య కంచుమేళం -కంచుతాళం కళాకృతి ఎంతో విశిష్టతను సంతరించుకుంది. వనదేవతల నేపథ్యాన్ని రామచంద్రయ్య ఆలపించే విధానాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఆయన పేరును సిఫారసు చేసిన నేపథ్యంలో భారతప్రభుత్వం 2022లో ప్రకటించిన పద్మశ్రీ అవార్డులలో సకిని రామచంద్రయ్యకు అత్యంత గౌరవం దక్కింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పద్మశ్రీలను అభినందిస్తూ రూ.కోటి నజరానాతో పాటు జిల్లా కేంద్రంలో 426గజాల ఇంటిస్థలం కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ వరాలేవీ రామచంద్రయ్య అనుభవించకుండానే అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమైన విషయమని తెలంగాణ ఆదివాసీ కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. సకిని రామచంద్రయ్యకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. రామచంద్రయ్య మృతితో మణుగూరు మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. ఆదివాసీల ప్రతిఇంటా జరుపుకునే వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రామచంద్రయ్య ఇక లేరన్న విషయాన్ని ఆ కుటుంబాలు జీర్ణించుకోలేక పోతున్నాయి. ఈ విషాదవార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్కలు వేర్వేరు ప్రకటనల్లో దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సకిని రామచంద్రయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటీవల ఆయన తల్లి మృతిచెందిన నేపథ్యంలో స్వయంగా వెళ్లి రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించడం కుదరని కారణంగా ప్రకటన ద్వారానే సంతాపం తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మనెమ్మ బావికూనవరం రామచంద్రయ్య నివాసానికి చేరుకొని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, పినపాక మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీల నేతలు, అధికారులు, వివిధ సంఘాల నేతలు రామచంద్రయ్య మృతిపట్ల ఆయన కుటుంబసభ్యులకు సంతాన్ని తెలిపారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి

**నడిగూడెం,జూన్23, ప్రభాతవార్త :**



భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మండల కేంద్రమైన నడిగూడెంలో బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ మాట్లాడుతూ .. దేశానికి ఆయన చేసిన సేవ ఎనలేనిదన్నారు. జాతీయ వారీగా భారత జాతికి స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షుడు ఎస్.కే.లతీఫ్, బండారు శోభారాణి, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, మొగలగాని వీరన్నగౌడ్, ఉపేందర్, శ్రీను, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి జాతర

**నడిగూడెం,జూన్23, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం యాదవులు గంగమ్మ తల్లి జాతరను ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. గ్రామవీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహిస్తూ గంగమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా పడి పంటలు మంచిగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని సుఖసంతోషాలతో జీవితాన్నిగడపాలని కోరుకున్నారు. కోరిన కోరికలునెరవేరాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు. పెద్ద ఎత్తున యాదవులు ఈ జాతరలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.



# సైన్స్‌ఇన్‌స్పైర్ జాతీయ స్థాయికి ఎంపికైన భవ్యశ్రీ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని త్రివేణి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పారెల్లి భవ్యశ్రీ 10వ తరగతి ఇన్స్‌పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ నందు జాతీయ స్థాయికు ఎంపికైంది. 2022 -2023 సంవత్సరానికి గాను జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికు ఎంపిక అవ్వడం జరిగింది. ఈ విద్యార్థిని 2023 -2024వ సంవత్సరంలో పదవ తరగతి 10/10 జీపీఏ సాధించింది. ఒకే సంవత్సరం రెండు విజయాలు సొంతం చేసుకోవడంతో త్రివేణి పాఠశాల అధ్యాపక బృందం ఆదివారం పాఠశాల ఆవరణలో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జంగాల మంజు, ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపల్ విమలాదేవి, అకాడమీ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్‌రెడ్డి, నాగలక్ష్మి, వాణి, భవ్యశ్రీ తల్లిదండ్రులు శ్రీనివాస్, సునీతలు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ అధ్యక్షురాలిగా మ్యాకల లావణ్య

### కరీంనగర్ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్

**మానకొండూర్, ప్రభాతవార్త :**



పాడి రైతుల సంక్షేమమే కరీంనగర్ డెయిరీ లక్ష్యమని కరీంనగర్ డెయిరీ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్ అన్నారు. ఆదివారం మానకొండూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామ పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షురాలిగా మ్యాకల లావణ్య, డైరెక్టర్లు ఎడ్ల లక్ష్మీ, కాల్వ ఐశ్వర్య నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ యూనిట్ మేనేజర్ సిహెచ్.సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ లక్ష్మీపూర్ గ్రామంలోని పాడిరైతులు పాడి పరిశ్రమ, వ్యవ సాయం ద్వారా రోజురోజుకు ఎంతో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు ఏడాది కాలంలో సుమారు 80లక్షల రూపాయలను విక్రయించడం జరిగిందన్నారు. పాడి రైతులు అభివృద్ధి కోసం కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్య క్రమంలో లక్ష్మీపూర్ ఇంచార్జ్ బాబు, సూపర్‌వైజర్ జక్కుల కుమార స్వామి, సంస్థ కార్యదర్శి పొదం జయరాజు, డైరెక్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి క్యాబినెట్లో రుణమాఫీపై నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల పరిధిలోని రేణికుంట గ్రామంలోని రైతు వేదిక వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు గ్రామశాఖ అధ్యక్షులు ఎలుక రాజు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు,రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం పాటించాలి

**అనంతగిరి ప్రభాతవార్త:**

భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం పాటించాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మెలుగూరి గోపయ్య తెలిపారు. ఇటీవల అనంతగిరి గొండ్రియాల, కొత్తగూడెం గ్రామాలలో పలువురు రైతుల వ్యవసాయ క్షేత్రాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి నమూనాలు సేకరించి గడ్డిపల్లి కేవీకే సహకారంతో మట్టి పరీక్షలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేసిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో భూసారం పెరగాలంటే పచ్చి రొట్ట పంటలు సాగు చేసుకోవాలని, చెరువు మట్టి తోలుకోవాలని, పశువుల పెంట కూడా ఉపయోగించాలన్నారు. దీంతో భూసారం పెరగడంతో పాటు నాణ్యమైన పంట దిగుబడి వస్తుందన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నెల్లూరి వెంకటప్పయ్య, గుడిమెట్ల శ్రీనివాసరావు, వాడకొప్పుల గురుస్వామి పాల్గొన్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



కామేపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త):
అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి ఆదుకోవడమే సర్కారు లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి అన్నారు. కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తలింగాల క్రాస్ రోడ్డులో రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో ఏక కాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేయడం కొరకు తీర్మానం చేసినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ఆదివారం ఘనంగా క్షీరాభిషేకం చేసి టపాసులు కాల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం జరిగినసమావేశంలో గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ... మాట ఇచ్చిన ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా అధికారంలోకి వస్తే 6గ్యారంటీలతో పాటు రూ. 2లక్షలు రుణమాఫీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. రుణమాఫీ వల్ల అనేక పేద రైతులు లబ్ది పొందుతారని బ్యాంకు నోటీసులు అందుకున్న రైతులకు ఈ రుణమాఫీతో మనోధైర్యం కల్పించారని చెప్పారు. ఇవే కాక మెనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ పథకాలన్నీటిని నెరవేరుస్తుందని రాబోయే స్థానిక ఎన్నికలలో జడ్పీటీసీ ,ఎంపీటీసీ, సర్పంచ్ సొసైటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, జి.గబ్రునాయక్, మాలోతు శంకర్‌నాయక్, బొడ్డు సునీత లక్ష్మీనారాయణ, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హన్మంతరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వరికోళ్ళు సైదులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ధరావత్ అనురాధ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, మాజీ ఎంపీపీలు మాలోతు సరిరామ్ నాయక్, జర్పల లక్ష్మణ్ నాయక్, చామంతుల విశ్వనాథం, నల్లమోతు వెంకటనర్సయ్య, మండల కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్



కామేపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం రుక్కితండా పంచాయితీ మాజీ సర్పంచ్ కొప్పుల వెంకన్న తండ్రి కొప్పుల లాలయ్య ఇటీవల మృతి చెందారు. ఆదివారం నిర్వహించిన దశదినకర్మలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పర్మిశెట్టి సాంబయ్య, రాములు, నాతి బ్రహ్మం, గుగులోతు మంగ్యా, కానబోయిన బిక్షం, కురుసం రవి, కానబోయిన వెంకట్, రాములు, ముత్తేబోయిన సురేష్, సత్యనారాయణ, గుగులోత్ కిషన్, గుగులోత్ బాను, బొళ్ళ కృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్, గుగులోతు రవి, కురుసం నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు,హైద్రాబాద్ సర్వీసులను నడిపించండి



ఇల్లందు, అర్బన్, జూన్, (ప్రభాతవార్త23:
వివిధ పనుల నిమిత్తం ఇల్లందు నుంచి హైద్రాబాద్ వెళ్ళి వచ్చే ప్రయాణికుల సరైన బస్సు సర్వీసులు లేక ఇబ్బందులు పడుతున్నరని దీన్ని దృష్టిలోపెట్టుకోని సర్వీలు నడిపించాలని ప్రయాణికులు ఆదివారం డిపో మేనేజర్ సంజీవ్‌రాణికి వినతిపత్రం అందజేశారు. ఉదయం 4గంటలకు ఇల్లందు నుంచిహైద్రాబాద్‌కు వెళ్ళేవిధంగ సర్వీసు నడపాలన్నారు. అదే విధంగ ఖమ్మం నుంచి రాత్రి 11గంటలకు ఇల్లందు చివరి సర్వీస్ నడిపించాలన్నారు. దీనిపై స్పందించిన సంజీవ్‌రాణి నడిపేందుకు కృషి చేస్తానన్నారు.

## చిన్నారికి పుస్తకాల వితరణ

ఇల్లందు, అర్బన్, జూన్, (ప్రభాతవార్త23:



పసిప్రాయంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారి బట్టు హిమానుజకు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ తనకు అవసరమైనపాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ చిన్నారిని చేరదీసి విద్యాబుద్ధలు చెప్పిస్తున్న పావ తాత. అమ్మ మలు సాంబయ్య, శ్రీదేవిలను ఈ సందర్భంగ అభినందించారు. ఇదిఇలా ఉండగ రవికుమార్ చూపించిన ఔదార్యన్ని తోటి న్యాయవాదులు, మిత్రులు అభినందించారు.

## కామ్రేడ్ ఎల్లన్న 28వ వర్ధంతి సభ



తల్లాడ, జూన్ 23, (ప్రభాతవార్త
మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎల్లన్న 28వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించి, జోహార్లర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం అట్టడుగు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడిన విప్లవ పోరాట యోధుడు నేటి తరం విప్లవోద్యమానికి ఆదర్శప్రాయుడు ఆయన ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, చాపలమడుగు రావేలు, మరియమ్మ, గొడ్ల పుల్లమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన అడవి పందికి చికిత్స తర్వాత అడవిలో వదిలిన ఫారెస్ట్ అధికారులు

కామేపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త):
గాయపడిన అడవి పందికి చికిత్స చేయించి ఫారెస్ట్ అధికారులు అడవిలో వదిలి వెళ్ళిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల రిజర్వు ఫారెస్ట్‌లో ఆదివారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు....ఫారెస్ట్ అధికారుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... ముచ్చర్ల గ్రామస్తులు ముచ్చర్ల క్రాస్ రోడ్డు సమీపంలో అడవిపంది గాయపడి ఉండటంను చూసి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవి అధికారులు గాయపడిన అడవిపందిని సింగరేణి వెటర్నరీ డాక్టర్ వద్దకు తీసుకెళ్ళి చికిత్స చేయించి అడవిపందిని ముచ్చర్ల రిజర్వ్ ఫారెస్ట్ కంపార్ట్‌మెంట్ నెంబర్ 4 లో వదిలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి డి.చక్రవర్తి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఎం.నాగరాజు, వి.నాగరాజు, ఎస్‌కె అప్జల్, బేస్ క్యాంప్ సిబ్బంది, కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.హరిప్రసాద్‌లు పాల్గొన్నారని తెలిపారు.





## నేరాలు-దారుణాలు

## అడవి పంది మాంసం అమ్ముతున్న వ్యక్తులు అరెస్ట్



బోనకల్, జూన్ 23, (ప్రభాతవార్త
మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ శివారులో అడవి పంది మాంసాన్ని గుర్తించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు మధిర ఎఫ్‌ఆర్‌ఓ విజయలక్ష్మి తెలిపారు. నాగులవంచకు చెందిన వెంకన్న, చిరునోములకు చెందిన మొగిలి అధ్యయ్యలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. డిప్యూటీ ఆర్‌ఓ వెంకట లక్ష్మి, సూరిబాబు, ఎఫ్‌బిఓ విజయ్, సురేష్, రాజేందర్, ఉపేంద్రయ్య, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## 25న వాహన లక్కీడ్రా ఎంపిక : జీఎం

ఇల్లందు, అర్బన్, జూన్, (ప్రభాతవార్త23:



ఇల్లందు సింగరేణి ఏరియాలోని వర్క్‌షాప్‌లో అవసరమైన 2డబ్ల్యూడీ క్యాంపర్ నాన్ ఏసీ వాహనాన్ని టెండర్ రూపంలో ఏర్పాటు చేసేందుకు టెండర్లను ఆహ్వానించినట్లు జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, ఈ టెండర్ వేసిన వారికి వాహనాలు కేటాయించేందుకు ఈ నెల 25 మధ్యహన్నం 3:30గంటలకు జీఎం కార్యాలయం ప్రాంగణంలో ఓపెన్ టెండర్ డ్రా తీయనున్నట్లు తెలిపారు.

## బిజెపి అవలంబిస్తున్న ప్రజా,కార్మిక,కర్షక విధానాలపై పోరాడుదాం: ఇఫ్టూ




ఇల్లందు, అర్బన్, జూన్, (ప్రభాతవార్త23:
కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేఖ విదాలనపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య అన్నారు. ఆదివారం ఎన్డీ అనుబంధ ఇఫ్టూ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొనిమాట్లాడుతూ, బిజెపి ఫాసిస్టు విధానాలను అవలంబిస్తు నియంతృత్వాన్ని పెంచి పోషిస్తుందన్నారు. జాతీయవాదాన్ని హిందు జాతీయవాదంగ మార్చేందుకుకుట్ర చేస్తుందన్నారు. ప్రైవేట్ మతోన్మాదులను తయారు చేసి అబద్ధపు ప్రచారం చేస్తు ప్రజాస్వామికవాదులపై దాడులు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలనుప్రైవేట్ పరం చేసే విధానాన్ని వ్యతిరేకించాలన్నారు. ఇదిఇలా ఉండగ సమావేశానికి ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు ఇఫ్టూ జాతీయ కార్యదర్శిగా పనిచేసి అకాల మరణం పొందిన ముక్తార్ పాషకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళిలర్పించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ, ఎన్డీ నాయకులు భాస్కర్, వెంకటేశ్వర్లు, విశ్వనాథ్, వరదయ్య, మదార్, రాంసింగ్, ఊక్లానాయక్, సాంబ పాల్గొన్నారు.




## డా.శ్యాంప్రసాద్‌కు బీజేపీ శ్రేణుల ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపుమేరకు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన జన సంఘ వ్యవస్థాపకుడు, మాజీ కేంద్రమంత్రి శ్యాంప్రసాద్ ముఖర్జీని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అల్లాడి వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, యువ మోర్చా మండల అధ్యక్షుడు అన్నం సాయిలక్ష్మణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బోడా సత్యనారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గద్దం శ్రీహరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత రామచంద్రయ్యకు నివాళులు అర్పించిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బావికూనవరం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు వారి నివాసానికి వెళ్ళి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ .. రామచంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట లక్ష్మీపురం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పోతిరెడ్డి గోవిందరెడ్డి, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీతారాంపురం ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం గాలులకు భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి సీతారాంపురం గ్రామం వద్ద భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో పక్కనే ఉన్న కరెంటు స్థంభంపై చెట్టుకొమ్మలు పడి కరెంటు స్థంభం కూడా నేలకొరిగింది. భద్రాచలం – ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు చెట్టును తొలగించి విరిగిన విద్యుత్ స్థంభం వద్ద కొత్త స్థంభాన్ని నిర్మించి విద్యుత్‌ను పునఃరుద్దరించారు. సుమారు గంట సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి చొరవ తీసుకుని యుద్ద ప్రాతిపదికన విద్యుత్‌ను పునఃరుద్దరించారు.

## నేస్తం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-జడ్పీటీసీ శ్రీలత**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




విద్య, వైద్య రంగాల్లో నిరుపేదలకు కొండంత అండగా ఉంటూ ఆపన్నహస్తంగా ఆర్థిక సహాయం చేస్తూ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న అభినందనీయమని బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. ఆదివారం మొరంపల్లిబంజర గ్రామంలో నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల్లెల వెంకన్న కుటుంబసభ్యులకు రూ.4,44 వేల విలువ గల చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి మాట్లాడుతూ .. మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నెల్లెల వెంకన్న గత మూడు సంవత్సరాల క్రితం తీవ్ర అనారోగ్యంతో మృతిచెందడంతో, మృతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి దాతల సహకారంతో రూ.3,16,000ల ఆర్థిక సహాయం చేయడంతో వాటిని ట్రస్ట్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల క్రితం వడ్డీకు ఇచ్చి నేటికి సుమారు రూ.4,44,000 రావడం వలన ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న వెంకన్న కుమార్తె హాసికకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ట్రస్ట్ సభ్యులతో కలిసి బాధిత కుటుంబసభ్యులకు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలతో పాటుపలువురు చెక్కును అందజేశారు. అనంతరం జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ .. నేస్తం చారిటబుల్ ట్రస్ట్‌ను చూసి మిగతా స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి, స్థానిక జడ్పీటీసీ హెచ్‌ఎంకే ఆదినారాయణ, రిటైర్డ్ హెచ్.ఎం.కొండు వెంకటేశ్వరరావు, మొరంపల్లి బంజర మాజీ సర్పంచ్ భూక్య దివ్యశ్రీ, మేడిగం లక్ష్మీనారాయణరెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ సంజీవరావు సేవలు భేష్

**-అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం**

**-అర్ధరాత్రి ఆరు బయట కనిపిస్తే చర్యలు తప్పవు**

**-వెల్లువెత్తుతున్న ప్రశంసల పర్వం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వై.సంజీవరావు సేవలు బేష్ అంటూ భద్రాచలం పట్టణవాసులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇటీవల కాలంలో పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు క్రమక్రమంగా సన్నగిల్లుతున్నాయి. దీనికి కారణం సీఐ సంజీవరావునే అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సాధారణ సమయంలో యువతకు చట్టాలపై, వాటి ద్వారా అమలయ్యే శిక్షలపై అవగాహన కల్పిస్తున్నారు. అదే తరహాలో రాత్రి 10 గంటల సమయం దాటిందంటే నిర్మానుష ప్రాంతంలో కానీ, వైన్ షాపులో ముందు కానీ, బెల్ట్ షాపులు ముందు కానీ మందుబాబులు బారులు తీరినా, యువకులు గుమి కూడిన అంతే సంగతి. స్వయంగా సీఐనే రంగంలోకి దిగి సరైన సమాధానం ఇస్తారని సామాన్యులు కొనియాడుతుంటారు. ఇటీవల జరిగిన ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏఎస్‌పి పరితోష్ పంకజ్ సూచనల మేరకు సీఐ అన్ని బూతులలో విస్తృతంగా పర్యటించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి తన మార్క్ చూపించారని ఏజెన్సీ వాసుల మన్ననలు సైతం పొందారు. ఏది ఏమైనా మందుబాబులపై, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడంతో భద్రాద్రి వాసులు హర్షాతిరేకాలు వ్యక్తపరుస్తున్నారు.

## సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఇటీవల ఫుడ్‌పాయిజనింగ్ కారణంగా మృతిచెందిన దుమ్ముగూడెంకు చెందిన బైరెడ్డి సాయి రాహుల్(23) జ్ఞాపకార్థంగా ఆదివారం కుటుంబసభ్యులు భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు గల సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిరాహుల్ తల్లిదండ్రులు బైరెడ్డి వెంకటరమణ, లలిత, సోదరుడు గోపిచంద్, బంధువులు కొండపల్లి నవీన్‌కుమార్, వేముల భార్గవ్, రాంబాబు పాల్గొన్నారు.

## వద్దన్నా వెంటపడ్డాడు కటకటాల పాలయ్యాడు

క్రైం ఖమ్మం, జూన్ 23, ప్రభాతవార్త:

వద్దన్నా వినలేదు తరచూ వెంటపడ్డాడు చివరకు యువకుడు కటకటాల పాలైన సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఖమ్మం నగరంలోని తుమ్మల గడ్డ ప్రాంతానికి చెందిన సాయికుమార్ అనే యువకుడు 15ఏళ్ల బాలికను రైల్లో ఆగ్రాకు తీసుకెళ్లాడు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న సదరు బాలికను ప్రేమిస్తున్నానంటూ ఇటీవల కాలంలో వెంటపడ్డాడు. బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. సాయికుమార్ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో బాలిక పట్ల వ్యవహరిస్తున్న తీరును గమనించి బాలికను బెదిరించి ఆగ్రా వైపు తీసుకెళ్లడం జరిగింది. క్రీడల్లో మంచి నైపుణ్యం ప్రతిభ ఉన్న సాయికుమార్ ఇలాంటి వక్రమార్గంలో ప్రయత్నించి చివరకు పోక్సో చట్టం కింద అరెస్ట్ అయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు సేకరించిన పోలీసులు ఆగ్రా నుండి ఇరువురుని పట్టుకొని బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. సాయికుమార్‌పై కేసు నమోదు చేసి ఫోక్సోకింద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## పోలీసుల అదుపులో చోరి నిందితుడు

క్రైం ఖమ్మం, జూన్ 23, ప్రభాతవార్త:

వరుసగా ఒకే రోజు మూడు వేరువేరు దుకాణాల్లో చోరీకి పాల్పడిన ఓ నిందితుడి పోలీసులు అదుపులో తీసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రగుంట తండాకు చెందిన నాగరాజు అర్ధరాత్రి వేళల్లో ఆయా దుకాణాల్లో చోరీకి పాల్పడ్డాడు. దుకాణ యజమానులు వేరువేరుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించారు. ఖమ్మంలోని పాతబస్టాండ్ వద్ద అనుమానంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులో తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## అర్ధరాత్రి ట్రాక్టర్ ఢీ గాయపడ్డ యువకుడు

రఘునాథపాలెం, జూన్ 23, ప్రభాతవార్త:

అర్ధరాత్రి వేళ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన సంఘటన ఇది. ఎస్ఆర్ గార్డెన్ వైపు నుండి ఖమ్మం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న నితిన్ చౌదరి అనే యువకుడిని ఢీకొనడంతో కాలు పూర్తిగా నుజ్జు అయింది. సమాచారం అందిన వెంటనే 107 వాహనం అక్కడ చేర్చుకొని ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలో ఉత్తమ పోలీస్ సేవా పథకాలు

క్రైమ్ ఖమ్మం,జూన్ 23, ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ సేవలు అందించిన పలువురు పోలీస్ అధికారులు సిబ్బందికి ఉత్తమ సేవ పథకాలు లభించాయి. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 16మందికి ఈ పథకాలు వర్తింపచేస్తూ జారీ చేసిన ఉత్తర్వులు పేర్కొన్నారు. ఏసిపి యు సాంబరాజు ఇంటిలిజెన్స్ ఇన్‌స్పెక్టర్ వై.వెంకటప్రసాద్ కమీషనరేట్‌లో కోర్ కమిటి ఎస్సై పి.సత్యనారాయణకు ఉత్తమ సేవా పథకాలు లభించాయి. అలాగే ఏఆర్ఎస్ఐలు యాకుబ్‌పాషా, హరిబాబు, సూర్యారావు, వెంకట సుబ్బారావు, సేవా పథకాలు దక్కినవి, వీరితో పాటు ఏఎస్ఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,మహిళాస్టేషన్ ఏఎస్ఐ సలీమాబేగం, కానిస్టేబుల్ హనుమ, గోపి, హెడ్ కానిస్టేబుల్, మోహన్‌రావు, కాజామియా, ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ హెడ్ నరసింహారావుతో పాటు మరో కానిస్టేబుల్ శ్రీనివాసరావు కూడా సేవ పథకాలకు ఎంపికైనట్లు ఉత్తర్వులు వెలవడ్డాయి.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

*మధిరరూరల్, జూన్ 23, ప్రభాతవార్త:*
రైతు రుణమాఫీపై మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఆదివారం స్థానిక మండల కాంగ్రెస్ కార్యాలయం ఎదుట బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రిమండలిలో రుణమాఫీపై నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. 2022 మే 6న రైతు డిక్లరేషన్ సభలో ఆనాడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ



చెప్పినట్లుగానే రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క నాయకత్వంలో మంత్రివర్గం దీనికి ఆమోదం తెలిపిందన్నారు. గత ప్రభుత్వం రూ.28వేల కోట్లు రెండు దఫాల్లో చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రూ.31వేల కోట్లు మాఫీ చేయడం గొప్ప విషయమన్నారు. రైతుకు రూ.రెండులక్షల రుణమాఫీ చేయడం వల్ల అప్పుల్లో కూరుకున్న రైతులకు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకటరమణగుప్తా, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హన్మంతరావు, కౌన్సిలర్ మల్లాది వాసు, నాయకులు తూమాటి నవీన్‌రెడ్డి, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



ఎర్రుపాలెం, జూన్ 23, ప్రభాతవార్త:
వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో రైతులకు ఒకే దఫాలో రూ.రెండులక్షలు రుణమాఫీ చేసి చూపిస్తున్నామని మండల కాంగ్రెస్ వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.రెండులక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

*మధిరరూరల్, జూన్ 23, ప్రభాతవార్త:*
బీజేపీ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు సుబ్బారావు పిలుపునిచ్చారు. స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో రెండురోజులపాటు జరుగనున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. వర్తమాన రాజకీయం గురించి సుబ్బారావు, మతం, మతోన్మాదం గురించి పి.రవి బోధించారు. ముందుగా సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శీలం నర్సింహారావు,





మండవ ఫణీంద్రకుమారి, మందా సైదులు, తేల్లప్రోలు రాధాకృష్ణ, రామనర్సయ్య, అనుమోలు భాస్కర్‌రావు పాటిబండ్ల వెంకట్రావ్, మద్దాల ప్రభాకర్, దిరిశాల జగన్మోహన్‌రావు,



ఆంజనేయులు, పెద్దబ్బాయి, పెంటి వెంకట్రావ్, శేషగిరిరావు, మధు, రామకిషోర్, చారి పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై కాంగ్రెస్ శ్రేణులు,రైతులు హర్షం

### సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:*
కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతుల రెండు లక్షలు రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులు, కాంగ్రెస్ శ్రేణులు నాయకులంతా హర్షం వ్యక్తం చేశారు. పలు చోట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్న పలు కార్యక్రమాల్లో రైతులు ఆయనను స్వయంగా కలుసుకొని పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్న పలు కార్యక్రమాల్లో రైతులు ఆయనను స్వయంగా కలుసుకొని పాలాభిషేకం చేశారు. ఈ



సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావీద్, రైతు సంఘం నాయకులు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దాసరి డానియల్ జిల్లా అధ్యక్షులు మొక్కర శేఖర్‌గౌడ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని నిరూపించుకుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతు రుణమాఫీ జరగలేదని రైతుల రుణాలు వడ్డీలకు వడ్డీలు పెరిగి రెట్టింపయ్యాయని ఆయన అన్నారు. కాగా రైతులు ఇబ్బందులు పడుతుండగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 31వేల కోట్ల రూపాయల రైతుల రుణాల మాఫీ కోసం ఖర్చు చేస్తుందని రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం రైతులకు తీపి కబురు చెప్పినట్లు అయిందని ఆయన పేర్కొన్నారు. రైతులంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవిస్తున్నారని అందరిలోనూ ఆనందం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

2004లో కరీంనగర్‌లో సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని అడ్డంకులు వచ్చిన 60ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2022 డిసెంబర్‌లో ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగులసంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలంగాణలో మరోమారు రుజువైందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదటపడకపోయినా రైతు కళ్లల్లో ఆనందం నింపాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2లక్షల రూపాయల రైతు రుణమాఫీకి నడుం బిగించిందని తెలిపారు. యావత్ తెలంగాణ రైతాంగంపక్షాన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా యువజన కిసాన్, ఎస్సీ సెల్, ఓబిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, యడ్లపల్లి సంతోష్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర మైనార్టీ నాయకులు బిహెచ్ రబ్బాని, శెట్టి రంగారావు, జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, సురేష్, ఫజల్, అంజనికుమార్, బచ్చలకూర నాగరాజు, కొంటెముక్కల నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.





మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళి



*మధిరరూరల్, జూన్ 23, ప్రభాతవార్త:*
దేశ సమగ్రత కోసం నిరంతరం పరితపించే మహోన్నత వ్యక్తిత్వం కాశ్మీర్ ఈ దేశంలో అంతర్భాగమేనని చెప్పి ఏక్ దేశ్‌మే దో విధాన్, దో ప్రధాన్ దో నిషాన్ నహీంచలేగా అని పోరాడి సాధించిన గొప్ప దేశభక్తుడు జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ నాయకులు కొనియాడారు. ఆదివారం మధిరలోని పార్టీ కార్యాలయంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, చిలివేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్‌రెడ్డి, డీవీఎన్.సోమేశ్వరరావు, నూతక్కి నర్సింహారావు, పగడాల నాగేంద్రబాబు, కుక్కల రాము, దోర్నాల రవీంద్ర, పగిడిపల్లి కాశీరావు, కత్తి రవికుమార్ పాల్గొన్నారు.

# రమణగుప్తా జన్మదిన వేడుకలు



*మధిరరూరల్, జూన్ 23, ప్రభాతవార్త:*
కలయిక వాకర్స్‌క్లబ్ సభ్యుడు, మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణగుప్తా జన్మదిన వేడుకలను క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాలకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను రమణగుప్తా కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడిచెట్టు రమేష్, గడ్డమణుగు భద్రం, చల్లా సత్యనారాయణ, నర్సింహారావు, రెడ్డి, మేడిశెట్టి కేశవరావు, బండి వెంకటేశ్వర్లు, వంగూరి గోపి, నేరెళ్ల శ్రీనివాసరావు, గోపాలరావు, మైలవరపు శ్రీనివాసరావు, అమరా నాగేశ్వరరావు, కలవారి బ్రహ్మం, పబ్బతి జగదీష్ పాల్గొన్నారు.

# కబ్జాలే కాదు..అక్రమంగా కట్టడాలు చేపడతాం

**-అడ్డుకుంటారా..ఆపే దమ్ముందా-ఆక్రమణలను అడ్డుకోవడంలో అధికారుల విఫలం**
**-ఆక్రమణల విషయంలో డబ్బులు సైతం చేతులు మారుతున్నాయా!**
**-అక్రమంగా వెలుస్తున్న నిర్మాణాలే నిదర్శనమని చెప్పొచ్చు**
**-ఇటు రెవెన్యూ, పురపాలక అధికారులు సైతం కామూష్**



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*
రేల్వే స్థలాలు అక్రమణకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి..కేవలం స్థలాల ఆక్రమణలే కాదు అక్రమ నిర్మాణాలు సైతం చెక చెక జరిగిపోతున్నాయి.. ఇదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే స్థలాల కబ్జాలే కాదు చూస్తున్నారుగా నిర్మాణాలు సైతం చేపడుతున్నాం..మమ్మల్ని అడ్డుకునేవాడ్వేరు అంత దమ్ముందా ఉంటే ఈ పాటికి వచ్చేవారు కదా అంత సీను లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు కబ్జాదారులు. రైల్వే స్థలాల ఆక్రమణల పర్వంపై వార్త పత్రికల్లో సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచురితమవుతున్నప్పటికీ వాటిని పట్టించుకునే వాడే లేరనే విషయం బట్టబయలవుతుంది. నిన్న మొన్నటి వరకు ఖళీ స్థలాలపైనే కన్నేసిన కబ్జాదారులు ఇప్పుడు ఒకడుకు ముందుకేసి రైల్వే క్వార్టర్ల స్థలాల వద్ద సైతం జెండాలు పాతుకుని కబ్జాలకు ఆపై కట్టడాలకు సైతం సిద్ధమవుతున్నారు. రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఉన్న ఈ కబ్జా వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, పూరపాలకం పరిధిలో స్థలాలు ఉన్నప్పటికీ ఇటు పురపాలక అధికారులు ఎవ్వరూ సైతం కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదనే విమర్శలు లేకపోలేవు. ఇదిలా ఉంటే ఇప్పటికే రైల్వే స్థలాలను ఆక్రమించుకుని కట్టడాలు చేపట్టిన వారు సైతం అది సరిపోవంటూ తిరిగి స్థలాలన కబ్జాలను చేసుకుంటూ ఆదీనపరుచుకుంటున్నారనే వార్తలు వినబడుతున్నాయి. గతంలో పురపాలక అధికారులు నోటీసులు ఇచ్చారనే వార్తలు వచ్చిన అవేవి ఈ కబ్జాలను, అక్రమ కట్టడాలను నిలువరించలేకపోయాయనే విషయం చకచకా కడుతున్న నిర్మాణాలను చూస్తుంటే తెలిసిపోతుంది. ఇదిలానే అధికారులు వదిలేస్తే రాబోయే కాలంలో రైల్వే పట్టాల ఆనవాళ్ల సైతం కనబడే అవకాశం లేకపోలేదని పలువురు వాపోతున్నారు.

-స్థలాల విషయంలో డబ్బులు చేతులు మారుతున్నాయా?

రైల్వే స్థలాల అక్రమణలకు సంబందించి డబ్బులు చేతులు మారాయనే వార్తలు బాహాటంగానే వినబడుతున్నాయి. మరి ఈ తంతు వెనక రాజకీయ నాయకులు ఉన్నారా లేక అధికారులు ఉన్నారా అనే విషయం బయటకు రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఆక్రమణ దారులకు అండగా ఉంటామని గతంలో నిర్మాణాలు చేపట్టుకుని దర్జాగా నివసిస్తున్న వారే తమకు ఆదర్శమని మాయమాటలు చెప్పి రూ.లక్షల్లో డబ్బులు ముట్టచెప్పారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఈ తతంగానికి అటు రైల్వే అధికారులు ఇటు రెవెన్యూ అధికారులు, పురపాలక అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేని పక్షంలో మరికొందు ఆక్రమణ దారులు కబ్జాలకు సిద్దంగా ఉన్నారనడంలో ఎటువంటి ఆశ్చర్యం లేకపోలేదు.

# ఎంఈవో పిల్లి శ్రీనివాస్‌కు ఘనంగా వీడ్కోలు

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
ఇల్లెందు మండల విద్యాధికారి, చల్లసముద్రం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిల్లి శ్రీనివాస్ పదవి విరమణ సందర్భంగా ఘనంగా ఉద్యోగ విరమణ కృతజ్ఞతా సమావేశాన్ని పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారులు సోమశేఖరవర్మ, వెంకటేశ్వరాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఈవోగా పిల్లి శ్రీనివాస్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఒక వైపు ఎంఈవోగా మరోవైపు పాఠశాల హెచ్ఎంగా తన విధులను ఎంతో భాద్యతాయుతంగా నిర్వహించారని అన్నారు. మండలంలోని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటు ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా బాధ్యతలను నిర్వర్తించారని తెలిపారు. విద్యాశాఖ నియమ నిబంధనల విషయంలో ఖచ్చితత్వాన్ని పాటిస్తూ అందిరి హృదయాల్లో మంచి పేరును సంపాదించుకున్నారని అన్నారు. ఇటు ప్రభుత్వ పాఠశాలలతో పాటుగా ప్రయివేటు పాఠశాలల నిర్వహణలోనూ తగిన సలహాలు సూచనలను అందిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యాభోధనే లక్ష్యంగా తన బాధ్యతలను చేపట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు





మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పిల్లి శ్రీనివాస్ సేవలను కొనియాడారు. అనంతరం డీఈవోలతోపాటుగా మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లి శ్రీనివాస్ దంపతులను శాలువాలు, పుష్పగుచ్ఛములతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణంపై విజిలెన్స్ అధికారులు స్పందించాలి

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
సింగరేణి ఇల్లెందు ఏరియా పరిధిలోని మహబూబాబాద్-ఇల్లెందు ప్రధాన రహదారిలో సింగరేణి యాజమాన్యం నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతను పాటించలేదని వెంటనే సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నభి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంతో సింగరేణిని ప్రయివేటు పరం చేయాలని చూస్తుంటే మరో వైపు అధికారులు అభివృద్ధి పేరుతో చేపడుతున్న రహదారులు, నిర్మాణాలలో నాణ్యతను పాటించకపోవడం గమనార్హం అన్నారు. మహబూబాబాద్-ఇల్లెందు ప్రధాన రహదారిపై రూ.20కోట్లతో నిర్మించిన బ్రిడ్జి నిర్మించిన కొద్దిరోజులకే లీకేజీలకు గురై వర్షం కురిస్తే నీరంతా బ్రిడ్జిపై నుంచి నీరుకారి ప్రధాన రహదారిపై ప్రవహిస్తుందని ఫలితంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిర్మాణంపై విజిలెన్స్ అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణంలో జరిగిన లోపాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, సుల్తానా, చందర్, ఈసం పద్మ, ఐలమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై ధర్నాను జయప్రదం చేయండి

*గుండాల, ప్రభాతవార్త:*
కేంద్రంలో భాజపా ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఇఫ్టూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ధర్నా ప్రచార కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఎనగంటి రమేశ్ మాట్లాడుతూ గతంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా కుదించి హక్కలను కాలరాస్తుందని, మోటార్, ఆటో, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు రూ.27వేలు, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని అన్నారు. ఈ నెల 26న జరిగే కలెక్టరేట్ ధర్నాను అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అటికం శ్రీను, పూసం కృష్ణ, పూనెం రోహిత్, కంటిక విజయ్, ఎనగంటి లాజర్, అటికం శేఖర్, కీసర భాస్కర్, కాంపాటి ఆధిత్య, ఎనగంటి చిరంజీవి,కీసరి సురేశ్, ఎనగంటి అనిల్, ఎనగంటి ప్రశాంత్, కుంజా జోగయ్య తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## బొగ్గు ఉత్పత్తికి వరణుడి ఆటంకం

**-ఏరియాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షం**
**-నిలిచిన 8వేల టన్నుల బొగ్గ ఉత్పత్తి..ఓబి పనులు**



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేని వార్షల కారణంగా ఇల్లెందు సింగరేణి ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. వర్షం కారణంగా ఉపరితలగనుల్లోకి భారీగే నీరు వచ్చి చేర డంతో బొగ్గ వెలికితీత పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం, ఇల్లెందులో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వార్షల కారణంగా ఉపరితలగనుల్లో చేరుకున్న వర్షం నీటిని తొలగించే పనుల్లో అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారనే చెప్పొచ్చు. ఐతే వర్షాలు ఏమాత్రం ఆగకుండా రెండు రోజులుగా కరుస్తుండటంతో ఒక వైపు నీటిని తొలగిస్తున్నప్పటికీ వర్షంతో మరలా ఉపరితలగనుల్లోకి భారీగా వచ్చి చేరుతుండటంతో ఏమీ చేయలేని పరిస్థితి నెలకొని ఉంది. వర్షంతో ఇల్లెందు ఏరియాలోని ఉపరితలగనుల్లో పూర్తిగా ఉత్పత్తి పనులు నిలిచిపోవడంతో సుమారు 8వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిందని అధికారులు పేర్కొంటున్నారు. ఒక వైపు బొగ్గు ఉత్పత్తితోపాటుగా ఓబీ(మట్టి) తొలగించే పనులు పూర్తి స్థాయిలో నిలిచిపోవడంతో ఉపరితలగనుల్లో నీటిని తొలగించే వరకు పనులు పున: ప్రారంభమయ్యేట్లుగా లేవనేది తెలుస్తోంది. ఆదివారం ఉదయం నుంచి కాస్త వరణదేవుడు శాంతించినప్పటికీ రాత్రి వర్షం పడే అవకాశలు ఉండటంతో ఆదివారం రాత్రి సైతం వర్షం కురిస్తే మరో రెండు రోజుల పాటు బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడే అవకాశాలు లేకపోలేవు. వర్షా కాలం కావడంతో ఉపరితలగనుల్లో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడే అవకాశాలు లేకపోలేవు. జూన్, జూలై, ఆగస్టు మాసాలలో వరణుడు తన ప్రభావాన్ని చూపిస్తే సింగరేణి సంస్థకు బారీగానే నష్టాలు వాటిల్లే ఆవకాశాలు లేకపోలేవు.

## కోల్ బ్లాకులను సింగరేణికి కేటాయించాలి




*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
కోల్ బ్లాక్‌లను ప్రయివేటు సంస్థలకు వేలం వేయకుండా సింగరేణికి కేటాయించాలని సింగరేణి మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ ఇల్లెందు బ్రాంచి కార్యదర్శి అబ్బాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిన సోలార్ ప్లాంట్ వద్ద కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం బొగ్గు గనుల ప్రయివేటీకరణను వేగవంతం చేస్తుందని అన్నారు. రాష్టంలో 8 ఎంపీ స్థానాలను గెలిచిన భాజపా ప్రభుత్వం తాము ఏమి చేసినా అడిగేవారెవ్వరే ఉద్దేశ్యంతోనే హైదరాబాద్ వేదికగా బొగ్గు వేలం పాటను నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ బిడ్డగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నప్పటికీ సింగరేణికి అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని ఇప్పటికైనా బొగ్గు గనుల ప్రయివేటీకరణలో బాగంగా బొగ్గు బ్లాకుల వేలాని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.

# రోగులకు మెరుగైన వసతులు కల్పించాలి

మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త





మిర్యాలగూడ ప్రాంతీయ అసుపత్రికి వివిధ సమస్యలతో వచ్చే రోగులకు, సహాయకులకు మెరుగైన వసతులు కల్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం అసుపత్రిలోని పరిసరాలను డాక్టర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వివిధ వార్డుల్లో నెలకొన్న పారిశుద్ధ్య, పరిశుభ్రత సమస్యలను వెంటనే పరిష్కరించి అసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలన్నారు. రోగుల వెంట వచ్చేసహాయకుల విశ్రాంతి కొరకు పచ్చని చెట్లను సంరక్షించడంతో పాటు బల్లాలను ఏర్పాటు చేయాలన్నారు. అసుపత్రికి వచ్చే రోగులు నమ్మకంతో రావాలని, అలా వచ్చిన వారిని సొంత ఇంటిని మైమరించేలా సౌకర్యాలను మెరుగుపర్చాలన్నారు. ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేసిందని, అసుపత్రి స్థాయిని బట్టి అధునాతనమైన మౌలిక వసతులతో పాటు వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం రోగులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరధ్, డిప్యూటి డిఎంహెచ్ఓ కేసా రవి, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## భారీ వర్షానికి నీట మునిగిన ఇళ్ళు

దమ్మపేట,ఏజెన్సీ,జూన్,23,(ప్రభాతవార్త ;



ఆదివారం తెల్లవారుజమున కురిసిన భారీ వర్షనికి మందలపల్లి బస్ స్టేషన్‌కు అనుకుని ఉన్న కాలని పూర్తిగా నీట మునిగింది. గతంలో ఎప్పుడు కూడ ఈ ప్రాంత నీట మునిగిన దాకలలులేవు. కొన్ని రోజుల క్రితం ఆర్‌టిసి బస్‌స్టాండ్ చుట్టు ప్రహారీ గోడ నిర్మించటంతో వర్షపు నీరు ఎటు వెళ్ళే మార్గం ఇళ్ళలోకి నీరు చేరింది ఆ ఇళ్ళలో నివాసం ఉండే వారు ఆధికారులకు సమాచారం ఇచ్చారు. ఆధికారులు నీరు బయటకు పోయే విధంగా చర్యలు చెపట్టారు.

## అమృతం సేవలు చిరస్మరణీయం
## ఎమ్మెల్యే బిఎల్‌అర్



మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త

అట్టడుగు వర్గాల అశాజ్యోతిగా, ప్రజాసమస్యలపై అవిశ్రాంత పోరాటం చేసిన మహనీయుడు కోడిరెక్క అమృతం అని, అయన సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అమృతం 21వ వర్ధంతి సందర్బంగా స్థానిక వినోభానగర్‌లోఅయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అయన మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్‌గా మురికివాడల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేవారన్నారు. అయన బాటలోనే సోదరుడు, స్థానిక మాజీ కౌన్సిలర్ స్వర్గీయ కోడిరెక్క విజయ్‌కుమార్ పయనించిప్రజాభిమానాన్ని చేరుకొని స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్‌గా గెలుపొంది ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారన్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోరెడిక్క శౌరి, కోడిరెక్క కిరణ్‌కుమార్‌లు ఎమ్మెల్యే బిఎల్‌అర్‌కు వారి తల్లిదండ్రుల ఫోటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కోడిరెక్క రాజేందర్, రాజరత్నం, కోడిరెక్క నూతన్, సన్ని, ఎడిఎ కోడిరెక్క రవికుమార్, మర్రి జోజి, తాళ్లపల్లి నాగయ్య, తాళ్లపల్లి నర్సింహ్మా, వార్డు ఇంచార్జి ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత గల విత్తనాలతో అధిక పంట దిగుబడులు

మేళ్లచెరువు జూన్ 23 ప్రభాతవార్త

మండలంలోని ఎర్రగట్టు తండాలో ఆదివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా నాణ్యత గల విత్తనాలను సమకూర్చున్నపుడే అధిక పంట దిగుబడులు వస్తాయని అన్నారు. వరి, పత్తి, మిర్చి విత్తనముల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని వ్యవసాయశాఖ ద్వారా లైసెన్స్ పొందిన డీలర్ దుకాణాల్లోనే విత్తనములు కొనుగోలు చేయాలని, దుకాణంలో బిల్లు తీసుకోవాలని, అట్టి బిల్లును పంట చేతికొచ్చేంత వరకు ఇంటిలో దాచి ఉంచాలని, విత్తనములు మొలకెత్తే దశలో, పూత దశలో పంటలోపం కనిపిస్తే వ్యవసాయశాఖ అధికారులను, సిబ్బందిని గానీ సం ప్రదించాలని, విత్తనములు తీసుకున్న వెంటనే మొలక శాతాన్ని చూసుకోవాలని, మొలక శాతం సంతృప్తికరంగా ఉన్నపుడే విత్తనాలుగా వాడాలని తెలిపారు. వ్యవసాయ భూముల్లో భూసార బలం పెరగడంతో కోసం పచ్చిరొట్ట ఎరువులను, ఎరువుల మట్టిని, పశువుల ఎరువులను, గొర్రెల, మేకల పెంట ఎ రువులను భూములకు తప్పనిసరిగా ఉపయోగించాలని, దీనివల్ల ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు.

## నేడు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం
## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

అశ్వారావుపేట రూరల్, జూన్ 23 ప్రభాతవార్త:

విద్యుత్ సమస్యల పరిష్కారం దిశగా విద్యుత్ ప్రజావాణీ కార్యక్రమాన్ని ప్రతీ సోమవారం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ ఎడిఇ వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి 1గంట వరకూ విద్యుత్ కార్యాలయాలలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకోగలరని అన్నారు. మండలంలోని అశ్వారావుపేట సబ్ డివిజన్ ఆఫీస్, అకౌంట్స్ ఆఫీస్‌లతో పాటు అశ్వారావుపేట, వినాయకపురం, దమ్మపేట, గండుగులపల్లిలో గల 33/11 కెవి సబ్ స్టేషన్‌ల అందు ఉన్న సహాయక ఇంజనీర్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందని కావున విద్యుత వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## యాద్గార్‌పల్లి చెరువు హద్దులపై అధికారుల సర్వే



మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి పందిర్లచెరువు సర్వే పనులను అదివారం రెవిన్యూ, ఐబి అధికారులు సంయుక్తంగా కలిసి నిర్వహించారు. మిర్యాలగూడ సామాజిక కార్యకర్త సరికొండ రుషికేశ్వర్‌రాజు చెరువు అక్రమణలపై అమరణ దీక్ష చేయనున్నట్లు ప్రకటించడంతో అధికారులు సర్వేపనులు చేశారు. చెరువు విస్తీర్ణంకు సంబంధించి మ్యాప్‌తో మిర్యాలగూడ తహశీల్ధార్ హరిబాబు, డివిజన్ సర్వేయర్ బాలాజీ అధ్వర్యంలో హద్దుల పనులను చేపట్టారు. ఈ సందర్భంగా రుషికేశ్వర్‌రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని చెరువులన్నింటికి సంపూర్ణంగా హద్దులు నిర్ణయించేంత వరకు మా అమరణనిరాహార దీక్ష కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్ఐ సత్యనారాయణ, ఐబి ఎఈ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ ఎల్లన్న వర్ధంతి

నేరేడుచర్ల జూన్ 23 ప్రభాతవార్త

ప్రజాయుద్ధం పోరుకెరటం కామ్రేడ్ ఎల్లన్న 28వ వర్ధంతిని ఆదివారం నేరేడుచర్లలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన యో ధుడు ఎల్లన్న అన్నారు. అలాంటి వ్యక్తి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రంలో వాస పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, పివైఎల్ వాస కరుణాకర్, లక్ష్మి, నాగమణి, శ్యామల, పావని, దేవయ్య, మాలాంబి, జానీబేగం , పాతిమా, కృష్ణమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

దమ్మపేట,ఏజెన్సీ,జూన్,23,(ప్రభాతవార్త ;

దేశానికి అన్నం పేట్టే రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.వి.సత్యనారాయణ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రైతులకు రెండు లక్షల రుణమాఫి చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకందన్నారు. 48 లక్షల మంది రైతులకు 31 వేల కోట్లు బడ్జెట్‌తో రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకొవడం నిజంగా హర్షించదగ్గ విషయమన్నారు. రైతు రుణమాఫికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వారావుపేట ఎమ్యెల్యే జారె ఆదినారాయణ లకు రైతుల తరపున కె.వి.సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరుద్ర ఆగమనం.!!
## మొదలైన వ్యవసాయ పనులు

దమ్మపేట, జూన్ 23 ప్రభాతవార్త:

మృగశిర కార్తె ముగియగడంతో ఆరుద్ర కార్తె మొదలైంది. వ్యవసాయ పనులు మొదలు పెట్టుటకు ఆరుద్ర కార్తె అనుకైలమైనది. ఈ కార్తెలో మాత్రమే కనబడేది ఆరుద్ర పురుగు. తొలకరి జల్లులు పడిన తరువాత ఆరుద్ర కార్తిలో ఆరుద్ర



పురుగులు దర్శనమిస్తుంటాయి. ఈ పురుగులు దుక్కులు దున్నిన చేలల్లో, పచ్చిక బయళ్ళలో కనువిందు చేస్తుంటాయి. ఈ పురుగు ముఖమల్ క్లాత్‌ను చుట్టుకున్నట్లుగా ఉండి ఎర్రగా, బుర్రగా, బొద్దుగా ఉంటుంది. అందంగా ఉండే ఈ పురుగు పంటలకు ఎలాంటి హానీ చేయదు. ఆరుద్ర పురుగులు దర్శనమిచ్చాయంటే వర్షాలు బాగా కురుస్తాయని రైతన్నల నమ్మకం. అయితే ఒకప్పటి మాదిరి ఈ ఆరుద్ర పురుగు దర్శన మివ్వడం లేదు. దీనికి ప్రధాన కారణం పంట పొలాల్లో క్రిమి సంహారక మందులు వాడకం పెరిగిపోవడంతో భూముల్లో విషవాయువులు పెరిగిపోయి పంటలకు మేలు చేసే పురుగులు క్రమేపి అంతరించిపోతున్నాయి.

వార్త





# నేతలకు తలొగ్గిన ఖాకీలకు

# తగిన శిక్ష...!

## అంతులేని ఖాకీల ఆగడాలు

## భయం భీతితో ప్రజానీకం...

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

**నేర స్వభావులే పాలకులైతే... చేతులకంటిన మానవ రక్తపు మరకలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి నేతల అడుగులకు మడుగులొత్తి తప్పుడు కేసులతో సమాజాన్ని భయపెట్టాలనుకునే ఖాకీలకు మల్టీజోన్-1 ఐజి రంగనాథ్ ఆశాఖకు ఊహించని షాక్ ఇచ్చారు. దీంతో జిల్లాలోని పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ప్రధానంగా జిల్లాలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్న ఇంతటి స్థాయిలో ఆరాచకాలు, అణచివేతలు, అభద్రత అకృత్యాలు ఆక్రనందనలు ఏనాడు ఈ స్థాయిలో జరగలేదని విమర్శలు ఉన్నాయి. ప్రధానగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో గత ఐదేళ్లలో నియంతృత్వ పాలన సాగిందనే విమర్శలు పోలీస్ శాఖపై వెల్లువెత్తుతున్నాయి.**


జిల్లా కేంద్రంలో టూటౌన్ సిఐగా విధులు నిర్వహించి, ప్రస్తుతం ములుగు జిల్లాలో స్పెషల్‌బ్రాంచ్‌లో పనిచేస్తున్న సిహెచ్.శ్రీధర్‌ను సస్పెండ్ చేయడంతో పాటు మరో ఐదుగురిపై చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రధానంగా ఆనాటి మంత్రి జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులను పక్కనపెట్టి శ్రీధర్‌ను తన ప్రత్యర్థులను అణచివేసేందుకు ఉపయోగించుకున్నాడనే బహిరంగంగానే విమర్శలు ఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారి నుంచి కింది స్థాయి పోలీస్ అధికారుల వరకు బిగ్‌బాస్‌గా ఈయనే వ్యవహరించే వారనే పేరుంది. ఖమ్మంలో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న కోయిని వెంకన్న అనే జర్నలిస్టు ఇంట్లో తుపాకీ తూటాలు లభ్యమయ్యాయని తప్పుడు కేసులు పెట్టి ఆయనను బెదిరించి ఆయుధాల చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద తప్పుడు కేసులు నమోదు చేసినట్లు సాక్షాత్తు పోలీస్ ఉన్నతాధికారుల విచారణలో వెల్లడి కావడం శోచనీయం. పాలకులను పరిపాలన పరంగా సమస్యలపై స్పందించి ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టేవారనే పేరుంది. కనీసం కూడళ్లలో చాయ్ హోటళ్ల దగ్గర పాన్ డబ్బాల వద్ద పాదాచారులు సైతం ప్రభుత్వ వైఫల్యాల గూర్చి చర్చించడం కూడా నేరంగా పరిగణించే వారు వందలాది మందిపై బైండోవర్ కేసులపై స్టేషన్‌లకు పిలిపించే వారు. ఈ తరహాలో భాగంగానే జర్నలిస్టు సంఘం నాయకుడు ఆకుతోట ఆదినారాయణపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో రాజద్రోహం, దొంగతనం, ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ, ఫోక్సో లాంటి చట్టాల కింద ఆనాటి మంత్రి అరడజను కేసులు నమోదు చేయించారు.

### - అంతులేని పోలీస్ ఆగడాలు -

పినపాకలో అక్కడి ప్రజాప్రతినిధి ఆగడాలకు అంతులేకుండా పోయిందనే విమర్శలు ఉన్నాయి. భూకబ్జాలను ప్రశ్నించినందుకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పలువురిపై అనేక కేసులు నమోదయ్యి ఉన్నాయి. అలాగే అశ్వారావుపేటలో ప్రజాప్రతినిధి సమీప బంధువులే రౌడీలా అవతారమెత్తిన అక్కడ ఖాకీలు పట్టించుకోలేదు. ఇల్లందులో రాజ్యాగ బద్ధంగా ఎన్నికయ్యి శాసనసభలో చేసిన ప్రమాణాలకు విరుద్ధంగా ఖాకీలను వాడుకుని కనుసైగలతో తమ అక్రమాలను ప్రశ్నించిన వారిపై పోలీస్ నిర్భంధాల ఖండనను ప్రయోగించారు. కొత్తగూడెం ప్రాంతంలో ప్రజాప్రతినిధి తనయుడి అనుయాయులకు పోలీస్ స్టేషన్‌లు దందాలకు అడ్డాలుగా మారాయని బలంగా వినిపిస్తున్నాయి. వీళ్ళ అకృత్యాలకు నిండు కుటుంబం బలైపోయింది. మధిర నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల ఆరాచకలపై ఆనాటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఆసెంబ్లీలో గోడు వెళ్లబుచ్చుకోవాల్సి వచ్చింది. పాలేరులోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్‌లలో ఖాకీల దైనందిన కార్యక్రమాలను నాయకులే నిర్దేశించే వారని విమర్శలు ఉన్నాయి.

### - ఖమ్మంలో ఖాకీల రూటే వేరు -

ఖమ్మం నియోజకవర్గంలో ఖాకీల కనుసన్నల్లోనే ఆరాచకలు జరిగేవని విమర్శలు ఉన్నాయి. భూకబ్జాలకు పాల్పడి కోట్లు దండుకున్నారు. మోటర్ సైకిళ్లపై తిరిగిన కొంతమంది కార్పొరేటర్లు బెంజ్ కార్లలో దర్శనమిస్తున్నారు. ఖాళీ జాగా కనబడితే కబ్జా చేసేవారు. అమాత్యుని ఇంటి వద్దనే ఎవరిపై ఏ కేసులు పెట్టాలో పోలీసులను పిలిపించుకుని ఆదేశాలు ఇచ్చేవారని ఆరోపణలు ఉన్నాయి. విపక్షాలకు చెందిన వారినే కాకుండా తమకు గిట్టని సొంత పార్టీ నేతలపై సైతం కేసులు పెట్టించే వారు సత్తుపల్లిలోని మామిడితోటల్లో యథేచ్ఛగా పేకాటను నిర్వహించేవారు. ఈ జూద గృహ నిర్వహణకు సహకరించినందుకు సత్తుపల్లి రూరల్ సిఐ ఎన్.వెంకటేశంను సస్పెండ్ చేయడం జరగింది. ఐదేళ్లకోకసారి ఎన్నికలు జరుగుతాయని, పాలకులు మారతారని తాము మాత్రం విధి నిర్వహణలో తప్పులు చేస్తే ఏనాటికైనా ఫలితం అనుభవించాల్సి వస్తుందనే విషయాన్ని గ్రహించని పోలీసులు కొందరు కాసులకు కక్కుర్తి పడి, పోస్టింగ్‌లకు ఆశపడి అడ్డదారుల్లో ప్రయాణిస్తే శిక్షలు తప్పవనే విషయాన్ని గ్రహించాల్సిన అవసరం ఉంది.





# గిరిజన విద్య మిధ్యే..

**చర్ల ప్రభాతవార్త:**

పోటీ ప్రపంచంలో విద్యా బోధనలో కార్పొరేట్ స్కూల్స్ దూసుకుపోతుంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే ఐదవ తరగతి చదివే విద్యార్థ్ధలకు కనీసం అ ఆ కూడా పూర్తిస్థాయిలో రాని పరిస్థితి మన్యం ప్రాంతంలోని మారుమూల గ్రామాల గిరిజన విద్యార్థుల్లో నెలకొంది.. కార్పొరేట్ స్కూల్స్‌కి ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు విద్యాబోధన సాగుతుందని విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తున్నా క్షేత్రస్థాయిలో మన్యం ప్రాంతంలో గిరిజన విద్య మిధ్యగానే మిగిలింది అనడంలో ఎటువంటి అతిశయోక్తి కాదు.

-చదువులకు ఆమడ దూరంలో మన్యం ప్రాంతం..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలలోని పాఠశాలలో చదువుకునే బాల బాలికలకు ప్రాథమిక విద్య సవ్యంగా సాగడం లేదు. టెక్నాలజీలో పాశ్చాత్య దేశాలతో పోటీ పడుతూ భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కీర్తింపబడుతుందని మన పాలకులు ఒక వైపు గొప్పలు చెప్తుండగా అందుకు భిన్నంగా మారుమూల గ్రామాల గిరిజన బిడ్డలకు కనీసం ప్రాథమిక విద్యను అందించలేని దయనీయస్థితిలో మన పాలకులు ఉన్నారు. మారుమూల గ్రామాలైన ఎర్రంపాడు, చెన్నాపురం, బక్కచింతలపాడు, కొరకట్ పాడు, కొండవాయి, బత్తినపల్లి, రామచంద్రాపురం, కుర్నపల్లి, బోదనెల్లి, పూసుగుప్ప గ్రామాలలో పాఠశాలలో విద్యబోధన చేసే ఉపాధ్యాయులు పాఠశాలకు ఎప్పుడు వెళ్తారో ఎప్పుడు వెళ్లరో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆయా పాఠశాలల్లో చదువులు సాగేది అంతంత మాత్రమే రోడ్ సౌఖర్యం లేని పాఠశాలకు ఉపాధ్యాయులు వెళ్లలేని పరిస్థితి ఒకలా ఉంటే రోడ్ సౌఖర్యం ఉన్న పాఠశాలల పరిస్థితి మరోలా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలల ఉపాధ్యాయులు పెద్దగా వెళ్లిన దాఖలాలు కనిపించవు ఒకవేళ వెళ్లినా రిజిస్టర్‌లో సంతకాలు చేసి కొద్దిసేపు సేదతీరి కాలం వెళ్లదీసి వస్తుంటారే తప్ప విద్యాబోధన మాత్రం చెయ్యరు. మన్యంలో నివసించే గిరిజన ఆదివాసీ తల్లిదండ్రులు తాము ఎలాగ చదువుకోలేదు తమ పిల్లలకు చదువుల కోసం స్కూల్‌కి పంపిస్తే మాస్టార్ రాని పరిస్థితి ఉంటే మా పిల్లలకు చదువు ఎలా వస్తుందని వాపోతున్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యి వారం రోజులు కావస్తున్నా నేటికి స్కూల్ వెళ్లని ఉపాధ్యాయులు కొందరు ఉన్నారంటే మండలంలో విద్యా వ్యవస్థ ఎలా నడుస్తుందో తెలుస్తుంది.

**-చదువులకు ఆమడ దూరంలో మన్యం ప్రాంతం**
**-ప్రాథమిక పాఠశాలల్లో విద్య అందని దాక్షానే**
**-నేటికి రేకుల షెడ్లూ, పూరి గుడిసెల్లో విద్యాబోధన**
**-ఐటీడీప ఉన్న గిరిజన బాలలకు నిరుపయోగం**
**-కుంటుపడుతున్న విద్యా వ్యవస్థ..**
**-చుక్కాని లేని నావ వలే మండల విద్య వ్యవస్థ**
**-అరకొర సౌఖర్యాలతో కాలం వెళ్లదీత...**

-ప్రాథమిక పాఠశాలల్లో విద్య అందని ద్రాక్ష

గిరిజన ప్రాంతంలో ప్రాథమిక విద్య అందని ద్రాక్షగానే మిగిలింది. పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక కొన్ని పాఠశాలల్లో ఉంటే మరికొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉండి పిల్లలులేని పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు కుర్నపల్లి పాఠశాలలో ఒకటి నుండి 7వ తరగతి వరకు 115 విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా ఇక్కడ కేవలం నలుగురు ఉపాధ్యాయులు ఉండగా ఒకరిని ఎర్రబోరు పాఠశాలకు డిప్యుటేషన్‌గా మరో ఉపాధ్యాయులురాలు మెటర్నిటీ లీవ్‌లో ఉన్నారు. ఎర్రబోరు స్కూల్ ఉపాధ్యాయుడు స్కూల్ ప్రారంభం రోజు వచ్చి మధ్యలోనే వెళ్లిపోయాడు. ఎర్రంపాడు చెన్నాపురం స్కూల్‌ల పరిస్థితి అంతంత మాత్రమే కాగా బోదనెల్లిలో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ఒక్కరే టీచర్ కావడం గమనార్హం..

-ఇంకా రేకుల షెడ్లలోనే విద్యాబోధన

మారుమూల గ్రామాలైన కొరకట్ పాడు కొండెవాయి బూరుగుపాడు బక్క చింతలపాడు రామచంద్రాపురం గ్రామాలలో నివసించే ఆదివాసీ పిల్లల చదువులు అగమ్యగోచరంగా ఉన్నాయి. ఆయయా గ్రామాలలో విద్యాబోధన రేకుల షెడ్ పూరిపాకల్లో నడుస్తుంది. చెంతనే ఐటీడీఏ ఉన్న గిరిజన విద్యకు భరోసా ఇవ్వలేకపోతుంది. అటవి శాఖ గ్రామాలు కావడంతో పక్కా భవణాల నిర్మాణాలకు అటవిశాఖ చట్టాలు అడ్డువస్తున్నాయని అంటున్న అధికారులు ఆ గిరిజనులకు మౌళిక వసతులు ఏందుకు కల్పిస్తున్నారనే ఉత్పన్నమయ్యే ప్రశ్న.. ప్రభుత్వం ఐటీడీఏ అధికారులు చొరవతీసుకొని ఆయా గ్రామాలలో పక్కా భవణాలు నిర్మించి విద్యాబోధన కల్పించాలని ఆదివాసీ గిరిజనం కోరుతున్నారు.

-చుక్కాని లేని నావ విద్యావ్యవస్థ..

మండలంలో విద్యా వ్యవస్థ చుక్కానిలేని నావలా ఉంది. మండలంలో ప్రాథమిక పాఠశాలలు 48, యూపిఎస్ పాఠశాలలు 14, హై స్కూల్స్ 6, జిల్లా పరిషత్ స్కూల్స్ 14, ఆశ్రమ పాఠశాలలు 2, కేజీబీవీ ఎయిడెడ్ పాఠశాల ఒకటి ఉంది. వీటన్నిటి సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలలకు వెళ్తున్నారా..? గాడి తప్పిన ఉపాధ్యాయులను గాడిలో పెట్టి మండలంలో విద్యా వ్యవస్థను సక్రమంగా నడిపించే మండల విద్యాశాఖ అధికారి ఇక్కడ లేకపోవడం గమనార్హం. ఇక్కడ ఇంచార్జి ఏంఈవో విధులు నిర్వహిస్తున్న ఝుంకీలాల్ పడమట నర్సాపురంలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తుడటంతో పాటు మరో నాలుగు మండలాలలకు ఆయనే ఇంచార్జి ఎంఈవో బాధ్యతలు నిర్వహించడం పనికి మించిన భారంగా మారింది. గాడి తప్పిన విద్యావ్యవస్థను గాడిలో పెట్టే అధికారి ఇక్కడ లేక పోవడంతో ఉపాధ్యాయులు ఆడిందే అటగా పాడిందే పాటగా మండల విద్యావ్యవస్థ తయాఆరైంది. ఇటువంటి పరిస్థితిలో మన్యం గిరిజన విద్య మిధ్యగానే మిగులుతుంది. ఇకనైనా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గిరిజన విద్యను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న వైకుంఠదామం

**వైకుంఠదామంలో శవాలకు బొందలు,సమాదులు...**
**ప్రకాష్‌నగర్ వైకుంఠదామంలో కొరవడిన పర్యవేక్షణ**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**

ఖమ్మం ప్రకాష్‌నగర్ చిన్న మున్నేరు వద్ద ఉన్న వెంకుఠదామం ఆదరణకు నోచుకోవడం లేదు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా దహన సంస్కరణలకు వచ్చే శవాలకు దహనం చేయాల్సి ఉండగా ఇక్కడ కొందరు వ్యక్తులు బొందలు తీసి శవాలను పూడ్చే కార్యక్రమాలను నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సమాధులు నిర్మిస్తూ



మృతుల కుటుంబాల వద్ద అంత్యక్రియలు నిర్వహించే వారు అదనపు డబ్బు వసూలు చేస్తున్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అక్కడి జవాన్ పర్యవేక్షణ లోపం, శవాలకు అంత్యక్రియలు నిర్వహించే వారితో చేతులు కలిపి, చేయి తడిపితేనే శవాల బొందలకు అనుమతులు కల్పిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే ఏరియాకు చెందిన ఓ వ్యక్తి ఇటీవల మృతి చెందగా ఆ మృతదేహన్ని వైకుంఠదామంలో పూడ్చి పెట్టడమే ఇందుకు ఉదాహరణ. శవాలను బొందలు పెట్టడంతో రాత్రి వేళల్లో కుక్కలు తవ్వి బయటకు లాగడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. అంతేకాదు జవాన్ చొరవతో శవాలకు అంత్యక్రియలు నిర్వహించే ఓ వ్యక్తి అస్థికల గదిని ఇంటిగా మార్చుకుని, రాత్రివేళల్లో ఇక్కడే మఖం వేయడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. గతంలో ఇలానే అస్థికల గదిని ఇంటిగా మార్చుకున్న వ్యక్తి విషయాన్ని పత్రికలో ప్రచురితమైతే ఇప్పుడు ఉన్న జవాన్ గది ఖాళీ చేయించి తిరిగి అదే వ్యక్తికి తాళాలు ఇచ్చిగదిని అప్పగించడం పలు విమర్శలకు తావిస్తోంది. డివిజన్‌లో సేకరించిన చెత్తను చెత్త వెహికల్స్ వైకుంఠదామం పక్కనే చెత్త డంపు చేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జవాన్ నిర్వాకంపై అదేవిధంగా అస్థికల గదిని స్వాదీనపర్చుకొని సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వైకుంఠదామం అంటే ప్రజల్లో ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించే విధంగా ఆహ్లాద భరిత వాతావరణాన్ని తలపించే విధంగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను వేడు కుంటున్నారు.

**మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి**
**రాష్ స్పీడులో కూడా 4094 కేసులు**
**ఏడాదిలో 2025 మైనర్ డ్రైవింగ్ నమోదు**
**ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు**

# పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

**క్రైం ఖమ్మం, జూన్ 23, ప్రభాతవార్త:**

ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్నారని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం మద్యం మత్తులో వాహనాలు నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని అన్నారు. అదే విధంగా మైనర్లు, బైకులు,కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారీన పడుతున్నారని తెలిపారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు 225 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు కాగా 4094ర్యాష్ డ్రైవింగ్ కేసులు, 661 డ్రంకన్ డ్రైవ్ కేసులు,881 ర్యాంగ్ సైడ్ డ్రైవింగ్ 1087 నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కేసులు, 993 త్రిబుల్ రైడింగ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. గతంలో మైనర్, డ్రైవింగ్ చేస్తూ పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి, తల్లిదండ్రులకి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరుపర్చడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష జరిమానా విధించే అవకాశం ఉంటుందని అన్నారు. కాబట్టి ఇకనైనా తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. మైనర్ డ్రైవింగ్ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సెఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్‌లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొందరు యువకులు ద్విచక్రవాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పు చేసి అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చుతూ పాదచారులను భయబ్రాంతులు కలిగేలా రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్‌తో ఆకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీస్ దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని అందులో భాగంగా 80 మోడిఫైడ్ సైలెన్సర్లు తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1000 జరిమానా విధించామని, ఇకపై



ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ డ్రైవ్‌లు ఇంకా కొనసాగుతాయని నిబంధనలు అతిక్రమించి తరుచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదే విధంగా లైసెన్సు, నెంబర్‌ప్లేట్ సక్రమంగా లేని, నెంబర్ ట్యాంపరింగ్ కలిగిన, నెంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై ఆయా పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వాహనంపై నెంబర్‌ప్లేట్ సరిగ్గాలేని 1087 వాహనాలపై రూ.2,17,400 ఫైన్ వేయటం జరిగిందన్నారు. ఇక నుండి మైనర్‌బాలుడు లేక బాలిక వాహనం నడుపుతూ పట్టుబడితే లేక నెంబర్ ప్లేట్ సరిగా లేకుండా వాహనం నడిపితే కోర్టుకు పంపటం జరుగుతుందన్నారు. కావున వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు.




## ఈపీ ఆపరేటర్ల ప్రశ్నాపత్రాన్ని ఆంగ్లంలో కూడా ఇవ్వాలి

**- మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 :*



సింగరేణి సంస్థ నిర్వహించే ఇంటర్నల్ ఈపీ ఆపరేటర్ల పరీక్షా పత్రాన్ని తెలుగుతో పాటు ఇంగ్లీషులో కూడా ఇవ్వాలని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించే సింగరేణి ఇంటర్నల్ ఈపీ ఆపరేటర్ల పరీక్షలో రాసేవారిలో ఇంగ్లీషు మీడియం చదివినవారు ఉండడవలన ప్రశ్నాపత్రాన్ని తెలుగుతో పాటు ఇంగ్లీషులో కూడా ఇవ్వాలన్నారు. డ్రైవింగ్ టెస్ట్లో అర్హత సాధించి కూడా రాతపరీక్షలో ప్రశ్నాపత్రం తెలుగులో ఉండడంతో సకాలంలో అర్థం చేసుకోకపోవడం వలన రాతపరీక్షలో అర్హత సాధించలేకపోతున్నారన్నారు. యాజమాన్యం ఇంగ్లీషులో కూడా ముంద్రించి ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో బ్రాంచి సెక్రెటరీ దర్శ రమేష్ పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యేను పరామర్శించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ ఇటీవల మృతిచెందడంతో ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎమ్మెల్యే పాయంను పరామర్శించారు. తొలుత రాములమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా ట్రైబల్వెల్ఫేర్ డీడీ మనెమ్మ పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామ్ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

*అశ్వాపురం,జూన్23,ప్రభాతవార్త.*

భారతీయ జనతా పార్టీ సిద్దాంతకర్త శ్యామ్ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం మొండికుంటలో మండల బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్యామ్ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మండల పార్టీ ఇంచార్జ్ కల్లూరి రామారావు మాట్లాడుతూ కలకత్తాలో జన్మించిన శ్యామ్ప్రసాద్ ముఖర్జీ ఉన్నతవిద్యను అభ్యసించి సంఘసంస్కర్తగా హిందుత్వవాదిగా జాతీయ సమైక్యతను చాటిచెప్పిన గొప్ప మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి యాస సురేష్రెడ్డి జీవన్రెడ్డి పసునూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పాయంను పరామర్శించిన మిత్రపక్షాల నాయకులు

*అశ్వాపురం,జూన్23,ప్రభాతవార్త.*



పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మృతిచెందగా ఆదివారం మండల మిత్రపక్షాల నాయకులు మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యేకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.పాయంను కలిసినవారిలో తెలంగాణ జనసమితి భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధానకార్యదర్శి పగడాల కరుణాకర్రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్రెడ్డి మండల కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్ గూడూరు శ్రీనివాసరెడ్డి బుర్రి యాకయ్య మర్రి మధుసూదన్రెడ్డి కాంగ్రెస్ పార్టీ మొండికుంట గ్రామశాఖ అధ్యక్షుడు కొండాబత్తుల ఉపేందర్ చిట్యాల సత్యం కాకర్ల రామారావు లవకుశరెడ్డి కృష్ణమాచారి తదితరులున్నారు.

## గిరిజన జానపద కళలకు సకిని రామచంద్రయ్య సేవలు చిరస్మరనీయం

*అశ్వాపురం,జూన్23,ప్రభాతవార్త.*




పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిన రామచంద్రయ్య మృతి గిరిజన జాతికి తీరనిలోటని ఆదివాసీ జేఏసీ మండల అధ్యక్షుడు కల్లూరి నర్సింహారావు అన్నారు. ఆదివారం మణుగూరు మండలం కూనవరంలో సకిని రామచంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కల్లూరి నర్సింహారావు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయ కళను జీవనోపాధిగా చేసుకొని అంతరించిపోతున్న డోలు వాయిద్యంతో దేశవ్యాప్త కీర్తిని చాటారన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ మండల ఉపాధ్యక్షులు శేఖర్ పెసా మొబిలైజర్ మునీశ్వరరావు అధ్యక్షుడు చాప ముత్తయ్య తుడుందెబ్బ మండల అధ్యక్షుడు తెల్లం శ్రీను జేఏసీ సభ్యులు ఇర్ప వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పీఎస్హెచ్ఎం పోస్టులు మంజూరుచేసి ఎస్జీటీలకు ప్రమోషన్లు కల్పించాలి

**-టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పదివేల పీఎస్హెచ్ఎం పోస్టులు మంజూరుచేసి ఎస్జీటీలకు ప్రమోషన్లు కల్పించి ఎస్జీటీలకు న్యాయంచేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ (పీఎస్హెచ్ఎం) పోస్టులు మంజూరు చేయకుండా మాట తప్పారని, ప్రస్తుత ప్రభుత్వమైనా అట్టి పదివేల పీఎస్హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి ఎస్జీటీలకు పధోన్నతి ఇచ్చి భర్తీ చేయాలన్నారు. విద్యారంగంలో ప్రాథమిక పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రాథమిక స్థాయిలో విద్యసరిగ్గా అందితేనే ఆ విద్యార్థి భవిష్యత్లో రాణిస్తాడని, దాని కొరకు ప్రతీ ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు, ప్రతీ తరగతికి ఉపాధ్యాయుడు చొప్పున స్టాఫ్ ప్యాటర్న్ ఉండాలని అన్నారు. అందువల్ల గత ప్రభుత్వం హామీ ఇచ్చినవిధంగా పదివేల పీఎస్హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి పీఎస్హెచ్ఎం అర్హతల విషయంలో ఎన్సీటీఈ విధించిన నిబంధనలను సవరించి డీఈడీ, బీఈడీ అర్హతలు కలిగిన ఎస్జీటీలకు కామన్ సీనియారిటీ పద్ధతిలో ప్రమోషన్లు కల్పించి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలో ప్రమోషన్ పొంది విధులలో చేరిన వారి ఖాళీలను గుర్తించి మిగిలిన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా భర్తీ చేసి పాఠశాలల్లో ఖాళీలు లేకుండా చూడాలని, ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని గాడిన పెట్టాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, జూన్ 23 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్చౌరస్తాలో రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి ఆదివారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పట్టణ కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ప్రధాన కార్యదర్శి నాగేందర్కు ఘన సన్మానం

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:*



తెలంగాణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయిస్ ఆసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం జిల్లాకు చెందిన పాశం నాగేందర్ నియమితమైన సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బ్యాంకు ఉద్యోగులు,అధికారులు ఆసోసియేషన్ చైర్మన్ కనకం జనార్ధన్రావు, నాగేందర్ని సన్మానించడం జరిగింది. నాగేందర్ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా తొమ్మిది సంవత్సరాల కాలం పనిచేసి తదుపరి రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులుగా అలిండియా కోఆపరేటివ్స్ బ్యాంక్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శిగా కూడా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంజిల్లా ఆసోసియేషన్ బాద్యులు ఎం రామకృష్ణ, సిహెచ్ ఓంప్రకాష్,కె.ఉపేంద్రనాథ్, ఉపేంద్రయ్య, బి.కృష్ణ, జి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 9 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులలో సుమారు 3000 మంది ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించుచున్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి పనిచేయుచున్న సహకార బ్యాంకులు మరింత అభివృద్ధి చెందుటకు మా రాష్ట్ర నాయకత్వం పూర్తిగా సహకరించగలవారము. ప్రభుత్వ పథకాలు జిల్లా బ్యాంకుల యాజమాన్యాల వారు తీసుకున్న నిర్ణయాలను అమలుపర్చుటకు బాద్యత వహించగలము. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకొనుట కొరకు యాజమాన్యాలకు ఉద్యోగులకుమధ్య బాధ్యత గల వారధిలాగా వ్యవహరించగలము. బ్యాంకుల అర్థిక అభివృద్ధి పెంచి వాటి నీడలో మా కోరికలను సామరస్యంగా సాధించుకొనగలము. సహకార స్పూర్తితో అందరి కోసం ఒక్కరు, ఒక్కరికోసం అందరూ ఉన్నట్టుగా వ్యవహరించగలము.సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినందులకు మా ఆసోసియేషన్ తరపున అభినందనలు తెలియపరచుకొనుచున్నాము. భవిష్యత్తులో రైతుల అభివృద్ధికి ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేయగలమని తెలియపరిచినారు.

## శిఖోర ఉమెన్స్ బ్యూటీ పార్లర్ను ప్రారంభించిన సింగపురం ఇందిర

*రఘునాథపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఆర్వీఎస్ కాంప్లెక్స్ వద్ద నూతనంగా జిల్లాలోనే మొదటిసారిగా అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన శిఖోర ఉమెన్స్ బ్యూటీ పార్లర్ను ఆదివారం కాంగ్రెస్పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పార్లర్లో అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన మిషన్లను ఆమె పరిశీలించారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ నేటి తరం మహిళలు తమ సౌందర్యంపట్ల ఎంతో ఉపయోగకరంగా భావించే ఉమెన్స్ బ్యూటీ పార్లర్ను మండలంలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్చందర్రెడ్డి, మారజోడు రాంబాబు,గాదె మహేందర్రెడ్డి, వైస్ ఎంపీపీ బానోతురంగమ్మ, బిక్కునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవి, నాయకులు మినుముల వెంకట్రెడ్డి, మహ్మద్ రషీద్, శ్రవణ్, కొయ్యడ మల్లేశ్, రంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా వద్దిరాజు రవిచంద్ర

### - హర్షం వ్యక్తం చేసిన కొట్టి వెంకటేశ్వరరావు

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:*



రాజ్యసభలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నియమితులయ్యారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ మేరకు వద్దిరాజును డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఓ ప్రకటనల తెలిపారు. సుధీర్ఘ రాజకీయ అనుభవం, జాతీయ రాజకీయాలపై అవగాహన, వివిధ అంశాలపై పట్టు, లోతైన విశ్లేషణ చేయగల సామర్థ్యం ఉన్న వద్దిరాజు రవిచంద్రకు రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ బాధ్యతలు అప్పగించడం పట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

## కొత్తగూడెం పట్టణంలో ఘనంగా అంతర్జాతీయ ఒలంపిక్ డే రన్



*కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 23 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా 20వ తేదీన దమ్మపేటలో మొదలైన ఒలంపిక్ డే రన్ 21వ తేదీన భద్రాచలం, 22న ఇల్లెందు మీదుగా ఆదివారం ఉదయం ఏడు గంటలకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంకు చేరుకుంది. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఒలంపిక్ క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం జిల్లా క్రీడల అధికారి సంజీవరావుకు క్రీడాజ్యోతిని అందించారు. జోరున వర్షం పడుతున్నా కూడా లెక్కచేయకుండా ఎమ్మెల్యే క్రీడాకారులతో కలిసి ఒలంపిక్ క్రీడా జోనయతి పట్టుకొని ఉత్సాహంగా రన్ చేశారు. ఇటీవల మృతి చెందిన ఒలంపిక్ సెక్రటరీ హరనాథ్‌రెడ్డికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఒలంపిక్ క్రీడలు అనేవి ప్రపంచంలో గొప్ప క్రీడలని, ఇప్పుడు వరల్డ్ వార్‌ల ద్వారా దేశాలు తమ ఆదిపత్యాని నిరూపించడానికి, తర్వాత కాలంలో ఒలంపిక్స్ క్రీడల్లో అత్యధిక పతకాలు సాధించి ప్రపంచ దేశాలు తమ ఆదిపత్యాన్ని చాటుతున్నాయన్నారు. జూలై నెలలో ప్యారిస్‌లో జరిగే ఒలంపిక్స్‌లో మన దేశం ఎక్కువ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహిధర్, శ్రీధర్, బరిగెల భూపేష్, గుమలాపురం సత్యనారాయణ, రాసపల్లి రాజేంద్రప్రసాద్, గొట్టాపు రాధాకృష్ణ, రాచర్ల రఘు, ఉదయ్, నాగేందర్, స్వాతి, అక్బర్, ఇందు పాల్గొన్నారు.

### నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

*కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 23 - ప్రభాతవార్త:*




నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, జుడీషియల్ విచారణ జరిపించి దోషులను శిక్షించాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఖయ్యూంలు అన్నారు. రామవరంలో సీపీఐ వీఎంఏ పట్టణ కమిటీ సమావేశంలో నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు రాశారని, జూన్ 4న విడుదలైన నీట్ ఫలితాల్లో ఎన్నడూ లేని విధంగా 67 మందికి 720కి 720 మార్కులు వచ్చాయని, టాప్ స్కోర్ వచ్చిన 67 మందికి మార్కులు వచ్చాయని, టాప్ స్కోర్ వచ్చిన 67 మందిలో ఆరుగురు హర్యానాలోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తాయని అన్నారు. నీట్ పరీక్షకు ఒకరోజు ముందే మే4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్‌కు చెందిన ముఠా 35 మంది విద్యార్థుల నుంచి రూ.30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు ఆరోపించారు. పూర్తి విచారణ చేయాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రసూల్ పాషా, మజ్జిగ రణధీర్, వెంకట్, శ్రీనివాస్, నరేష్, సురేష్‌లు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

*కొత్తగూడెం అర్బన్, జూన్ 23 - ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 28వ వార్డులో రామటాకీస్ ఏరియాలో భారతీయ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యాంప్రకాష్ ముఖర్జీ వర్ధంతిని నర్విహించారు. సేవాహి సంఘటన ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు ఉచిత పోషక ఆహారం భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గుమలాపురం సత్యనారాయణ, రామారావు, చిన్ని రాములు, ప్రశాంతి, నిరంజన్, కరుణ పాల్గొన్నారు.

## గొత్తికోయ పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి భరోసా 'కొల్లి' ఫౌండేషన్ బాధ్యత



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:*

సమాజంలో నిస్సహాయతకు గురై ఆలనా పాలనా లేకుండా అడవి బాట పట్టే గొత్తికోయ పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి కొల్లి ఫౌండేషన్ పూర్తి బాధ్యత వహిస్తుందని, ఆ పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించడమే తమ ఫౌండేషన్ సిద్ధంగా ఉందని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషియన్ అండ్ హెల్త్ నిపుణురాలు దివ్య ఆ ప్రాంత గిరిజనులకు పౌష్టికాహారాన్ని అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సమాజంలో అనేక ఇబ్బందులకు గురవుతున్న గొత్తికోయ గిరిజనులకు తమ ఫౌండేషన్ ద్వారా అన్ని రకాలుగా సహకారాలు అందిస్తామని అన్నారు. అడవి ప్రాంతంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గొత్తికోయ గిరిజనుల బిడ్డలకు సంపూర్ణ సహకారం అందించడమే ఉపాధ్యాయులు జ్యోతి చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ రమేష్, పాల్గొన్నారు.

### అఖండ్ భారత్ కోసం శ్యాంప్రసాద్ ముఖర్జీ పాటుపడ్డారు

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 - ప్రభాతవార్త:*



అఖండ భారత్‌ఐక్యంగా ఉండాలని శ్యాంప్రసాద్ ముఖర్జీ అకాంక్షించి ఆ దిశగా పాటుపడ్డారని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ అన్నారు. ఆదివారం లాలుతండా గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖర్జీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వినోద్, రాజేష్, మహాలక్ష్మీ పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు జరిగాయి.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా నియామకం

*ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:*




రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. ఆయన ఇటీవలే పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆశీస్సులతో రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన విజయం తెలిసిందే. బీసి వర్గానికి చెందిన ఎంపీ రవిచంద్రను పార్లమెంటరీ పార్టీ ఉప నేతగా నియమించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు,బీసీలతో పాటు అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## నేడు ప్రజావాణి

*కొత్తగూడెం కలెక్టరేట్, జూన్23 - ప్రభాతవార్త:*

ప్రజల వినతులను స్వీకరించే ప్రజావాణి సోమవారం ఉదయం 10.30గంటలకు ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ప్రజా సమస్యలపై వినతులు, ఫిర్యాదులలను లిఖితపూర్వకంగా అందజేయాలన్నారు. అధికారులు సకాలంలో కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు.

## బీజేపీ జిల్లా కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



*కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:*

బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శ్యాంప్రకాష్ ముఖర్జీ వర్ధంతిని జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అఖండ



భారతదేశ నిర్మాణంలో శ్యాంప్రకాష్ కృషి అమోఘమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోముల రమేష్, శ్రీరాం, సాయికిరణ్, గొడుగు శ్రీధర్ యాదవ్, మాలోత్ గాంధీ పాల్గొన్నారు.

## తెలంగాణలో గ్రూప్2, గ్రూప్3 పోస్టులు పెంచాలి

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



*కొత్తగూడెం, జూన్ 23 - ప్రభాతవార్త:*


రాష్ట్రంలో గ్రూప్2, గ్రూప్3 పోస్టులు పెంచాలని, గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రూప్ 2,3 పోస్టులు పెంచుతామని జీవో 46 బాధితులకు న్యాయం చేస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అదే విధంగా రానున్న అక్టోబర్‌లో మెయిన్స్ పరీక్షకు ఒక పోస్టుకు వంద మంది ప్రిలిమ్స్ పాసైనన అభ్యర్థులకు 1:100 అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో వినయ్, సోను, నన్ను, సమీర్, మురళీ పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీకి నివాళులు అర్పించిన కొండపల్లి



**ఖమ్మం రూరల్, జూన్ 23, ప్రభాతవార్త:** నిరంతరం దేశ సమగ్రత కోసం ధర్మ పరిరక్షణ కోసం పరితపించి బలిదానమైన మహానుభావుల త్యాగాల మీద నిర్మాణమైన పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. భారతీయ జనసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు జాతీయవాది డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని ఖమ్మం రూరల్ మండలంలోఇ కొండపల్లి శ్రీధర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించే కార్యక్రమంలో సహచర బిజెపి నాయకులతో కలిసి పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ నాటి ప్రధాని నెహ్రూ అసమర్ధ విధానాలను నిరసించి జమ్మూకాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగ అని నినదించిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీని జమ్మూకాశ్మీర్‌లో నాటి షేక్ అబ్దుల్లా ప్రభుత్వ అక్రమ అరెస్టుచేసి చిత్రహింసలకు గురిచేసి హత్య చేసిందని దేశ సమగ్రత కోసం ఆయన ప్రాణాలను కూడా తృణపాయంగా వదిలేశారన్నారు. భారతదేశానికి ఒకే జెండా ఒకే ప్రధాని ఒకే విధానం ఉండాలని ఎలుగెత్తి చాటిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఆయన స్థాపించిన పార్టీకి కార్యకర్తలు కావడం గర్వకారమని శ్రీధర్‌రెడ్డి అన్నారు. అర్టికల్ 370 తొలగించాలనేటువంటి శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆకాంక్ష నేటి మోడీ ప్రభుత్వం సాకారం చేయడం అభినందనీయం అని శ్రీధర్‌రెడ్డి అన్నారు. నివాళులర్పించిన వారిలో పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్‌రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుదర్శన్ బిజేవైఎం నాయకులు నలమాస శ్రీనివాసరావు, వేకినాటి రాంబాబు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు సత్తి నాగరాజు, బిజేవైఎం జిల్లా కార్యదర్శి పృధ్వినాయక్, బిజేపిమండల ప్రధాన కార్యదర్శులు కొమరబత్తిని వెంకన్న, లంకపల్లి సాగర్, ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుడాపార్కును సుందరీకరణ చేయాలి



**రఘునాథపాలెం, జూన్ 23, ప్రభాతవార్త:** ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ఏకైక మండలం రఘునాథపాలెం సుడా అర్బన్ పార్క్‌ను సుందరీకరణ చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగందర్ సూచించారు. ఆదివారం రఘునాథపాలెం మండలం కాంప్లెక్స్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కును ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ పార్కులో గతంలో పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి నిర్మించిన విషయం తెలిసిందే. తాజాగా పరిశీలించిన అనంతరం సందర్శకులకు ఉపయోగపడే రీతిలో అదనపుపోస్టులు కల్పించాలని ఆయన కోరారు. ఖమ్మం నియోజకవర్గానికి ప్రాథమిక వివరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో అభివృద్ధికి సహకరిస్తామని ఈ సందర్భంగా సిబ్బంది చెప్పారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కొత్వాల



**పాల్వంచ టౌన్, జూన్ 23 - ప్రభాతవార్త:** పాల్వంచలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు ఆదివారం దర్శించుకొని పూజలు చేశారు. ఆరుద్ర కార్తె సందర్భంగా కొత్వాల పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, పాకాలపాటి రోశయ్య చౌదరి, యర్రంశెట్టి మధు, వజ్జల రాము, పాబోలు నాగేశ్వరరావు, ఉండేటి శాంతివర్ధన్, గండు భరత్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయానికి కొత్వాల హర్షం

**పాల్వంచ, జూన్ 23 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయాలన్న నిర్ణయం మేరకు వారి నిర్ణయాన్ని హర్షిస్తున్నామని డీసీఎంఎసే చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 24.6.2024 తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో రైతుల సంబురాలు నిర్వహించడం జరుగుతుందని, రాహుల్, రేవంత్‌రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం, కేక్ కటింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## లీగల్ సెల్ కన్వీనర్‌గా సింగం

**ఖమ్మంలీగల్, జూన్ 23, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్‌గా ఖమ్మం బార్ ఆసోసియేషన్ సభ్యుడు సింగం జనార్దన్‌ను లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ ఆదివారం తన చాంబర్‌లో లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమిస్తూ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆశోక్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచిచారు. లీగల్ సెల్ న్యాయవాదుల సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తుందన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకి భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్‌కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇటికాల విశ్వనాథచారి అస్తమయం

**కార్పొరేషన్,జూన్ 23,ప్రభాతవార్త:**



చివ్మప్రాడి గ్రామంలో 30 సంవత్సరాలపాటు ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి గ్రామంలో తన పేరు మీద ఒక్క భవనంతో గ్రంధాలయం నిర్మించిన ఇటికాల విశ్వనాధ్‌చారి ఆదివారం అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ ఖమ్మంలోని ఆసుపత్రిలో మరణించారు. ఆయనకు భార్య,నలుగురు కుమారులు ఉన్నారు. కుమారులు అందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా వారి అడుగు జాడల్లో నడుస్తున్నారు. ముగ్గురు కుమారులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. 2వ కుమారుడు టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ ఇంజనీరింగ్, వాస్తునిపునిడిగా 3 రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచారు. విశ్వనాధచారి శిష్యులు వివిధ రంగాల్లో ప్రముఖులుగా రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**పాల్వంచ, జూన్ 23 - ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. పాల్వంచలోని శ్రీనగర్‌కాలనీలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు స్వగృహంలో ఆ మహనీయుడి వర్ధంతిని జరిపించారు. అనంతరం ఆయన శ్యాంప్రసాద్



ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అఖండ భారతదేశం కోసం ప్రయత్నించిన మొట్టమొదటి దేశభక్తుడు ముఖర్జీ అని అన్నారు. ఆయన ప్రతీ క్షణం అతని శరీరంలోని ప్రతీ కణం మాతృభూమికి సేవ చేయాలనే పరితపించే వారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, గందమళ్ల కిరణ్‌కుమార్ గౌడ్, మాదారపు లక్ష్మణ్, నందిగాం వెంకటరమణ, మడిపల్లి కనకరాజు, మాలోత్ ప్రశాంత్ నాయక్, నిమ్మల నాగలక్ష్మి, కంబాల సురేష్, గుండు రాజు, కృష్ణంరాజు, కంబాల నరేష్‌లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో జరుగుతున్న అవినీతిపై ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి



**పాల్వంచ టౌన్, జూన్ 23 - ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి ప్రభుత్వ అధికారులపై దృష్టి సారించాలని టీడీపీ నేత కనగాల అనంతరాములు అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అవినీతి ప్రభుత్వ అధికారులలో ఇంకా రెచ్చిపోతున్నారని, తాము ఎక్కడా తగ్గేదేలేదన్నట్లు నూతన ప్రభుత్వంలో కూడా తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారని, ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకొని పనిచేయకుంటే డిస్మిస్ అని మంత్రులు ప్రకటన ఇస్తున్నారని, అవినీతికి పాల్పడితే డిస్మిస్ అవుతామని తెలిసినా కానీ కొంతమంది అధికారుల్లో మార్పు రావడం లేదని అన్నారు. ఎమ్మెల్యే కూనంనేని నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై బిల్ కలెక్టర్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు జరుగుతున్న అవినీతిపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సేమావేశంలో సంద్ర రవి, బత్తిని దుర్గారావు గౌడ్, బెల్లంకొండ బాబురావు, సుధాకర్, సీతారాంబాబు పాల్గొన్నారు.

# వడ్డే తులిశమ్మ గృహం ఉద్యమ కేంద్రం



## వడ్డే తులిశమ్మకు నివాళ్లులర్పించిన నాయకులు

కారేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త : విశ్వనాధపల్లిలోని ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ అత్తయ్య వడ్డే తులిశమ్మ గృహం కారేపల్లి మండలంలో సీపీఐ(ఎం) ఉద్యమ కేంద్రంగా బాసిల్లిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆదివారం పేర్కొన్నారు. విశ్వనాధపల్లిలో సీపీఐ (ఎం) సానుభూతిపరురాలు వడ్డే తులిశమ్మ సంస్మరణ నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మృతురాలు వడ్డే తులిశమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. తులిశమ్మ కుమారుడు వడ్డే రామయ్యకు సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ... వడ్డే తులిశమ్మ కుటుంబం పార్టీ కష్టకాలంలోను అండగా నిలిచి పార్టీ విధేయతను చూపిందన్నారు. కుటుంబ పరంగా 4తరాలకు వారధిగా నిలిచి అందరిలో ఆత్మవిశ్వాసం పెంచి తనువు చాలించిన మార్గదర్శి అని కొనియాడారు. తులిశమ్మకు నివాళ్ళులర్పించిన వారిలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ వడ్డి అజయ్‌బాబు, సీపీఎం మండల కార్యదర్శి కె నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, పండగ కొండయ్య, వల్లభినేని మురళి, దమ్మాలపాటి ప్రభాకర్, ప్రముఖ వ్యాపారవేత్త నున్నా రమణ, తుళ్లూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు చావా నారాయణ, పోట్ల వీరేందర్, బానోత్ రాంమూర్తి, నర్సింగ్ శ్రీనివాసరావు, సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, వల్లభినేని గురవయ్య, రైతుబంధు మాజీ గుగులోత్ శ్రీను, వడ్డే అనంతరామయ్య, మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేందర్, బానోత్ దేవ్లానాయక్, బీఆర్ఎస్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు, బానోత్ రాందాస్, సీపీఐ నాయకులు తాతా వెంకటేశ్వర్లు, చెరుకూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామోజిరావు బహుముఖ ప్రజ్ఞాశాలి చిరస్మరణీయుడు



వైరా, జూన్23,ప్రభాతవార్త: పద్మవిభూషణ్ చెరుకూరి రామోజిరావు మరణం తెలుగుజాతికి తీరని లోటని ఆయన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి చిరస్మరణీయుడని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. ఆదివారం మున్సిపాల్ స్టేడియంలో జనచైతన్యవేదిక నిర్వాహకులు షేక్ పాషా సంగమేశ్వర ప్రసాద్ ఆధ్వరనయంలో జరిగిన రామోజిరావు ఘన నివాళులు అనే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన భిన్న రంగాల్లో అద్భుతంగా రాణించారని సినిమాలు వినోదం మీడియా వ్యవసాయం విద్యాపాలనపై తనదైన ముద్రవేశారు అని అన్నారు. ఆయన జీవిత పర్యంతం ఆయనలో వినమ్రత సడల లేదని అన్నారు. అతి సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన రామోజిరావు జీవన ప్రస్థానం ఒక అద్భుతం అసాధారణం అని భారతీయ పత్రికా రంగంలో ముఖ్యంగా తెలుగు పత్రిక రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణయిామని అన్నారు. లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపఅ మురళీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాల వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు బొంతు రాంబాబు మాటానడుతూ మీడియా రంగంలో రామోజిరావు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని నిబద్ధత నవ్యత అసమాన పనితీరు వంటి అంశాల్లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పారని అన్నారు. ఆయన కాలానికి అనుగుణంగా నడుచుకున్నారని, కాలం కన్నా వేగంగా పరుగులు తీశారని అన్నారు. ఆయన ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనోపాధికి సహకరించిన వ్యక్తి రామోజిరావు అని అన్నారు. వక్తలు మాట్లాడుతూ నిరంతరం శ్రామికుడు రామోజిరావు 87 సంవత్సరాల ఆయన సుదీర్ఘ జీవనం పైన భావితరాలకు అనుసరణీయమని తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే మహా యజ్ఞంలో ఆయన కీలక భూమికి తన మానసిక పుత్రక ఈనాడు దినపత్రిక ద్వారా పోషించారని కొన్ని నెలల్లో 50 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న ఈనాడు పేపర్ వేళ ఆయన లేకపోవడం తీరని లోటని అనాననరు. రామోజిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు స్వచ్ఛంద సంస్థలు నాయకులు చెరుకూరి చలపతిరావు, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, పొదిలి హరినాథ్, దార్న రాజశేఖర్, జాలా రామకృష్ణ, ఏదునూరి వెంకన్న, రాచకొండ సాయి, సూర్యదేవర శ్రీధర్, గుతానత నాగేశ్వరరావు, జాలాది రామకృష్ణ, మిట్టపల్లి నాగి, మచ్చా రామారావు, ఫణితి సైదులు, మేడా సూర్యప్రసాద్, తాండ్ర రమేష్, ఏదునూతల బుచ్చిరామారావు పాల్గొన్నారు.

# 48 గంటల్లో మైనర్ బాలిక కిడ్నాప్ కేసు ఛేదించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత

మిర్యాలగూడ, జూన్ 23 ప్రభాతవార్త మిర్యాలగూడ పట్టణంలో ఇటీవల కిడ్నాప్‌కు గురైన బధిర(మూగ,చెవుడు)మైనర్‌బాలిక కిడ్నాప్ కేసులో చాకచాక్యంగా వ్యవహరించి 48గంటల్లో కేసునుచేదించి, నిందితున్ని అరెస్ట్ చేసి బాలికను తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చిన ఒన్‌టౌన్ పోలీసులు అందరిచేత శహబాష్ అనిపించుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రాంనగర్‌కు చెందిన 16 ఏళ్ల బదిర బాలికను సమీపంలోని ఒప్లాంట్‌లో పనిచేస్తున్న వలస కూలీ అయినయువకుడు మాయమాటలతో మభ్యపెట్టి ఈనెల 19న రాత్రి బాలికను కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. బాలిక తల్లిదండ్రులు ఒన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సిఐ సుధాకర్ అధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సిసిటీవి పుటేజ్ దృశ్యాలు,మొబైల్ సిగ్నల్స్ అధారంగా బాలిక అంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం వద్ద ఉన్నట్లు కనుగొన్నారు. ప్రత్యేక పోలీస్ బృందం వెంటనే అక్కడికి చేరుకొనినిందితునిడిని, బాలికను అదుపులోకి తీసుకున్నారు. బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకుఅప్పగించి, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కుతరలించారు. తమ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తమ బదిర కుమార్తెను క్షేమంగా ఇంటికి చేర్చినఒన్‌టౌన్ పోలీసులకుతల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కేసును చాకచాక్యంగా చేధించిన ఒన్‌టౌన్ సిఐ సుధాకర్, ఎస్ఐలు శ్రీనునాయక్, రవినాయక్, కానిస్టేబుల్ఎస్.వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఉన్నతాధికారులు ప్రశంసించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



కారేపలి, జూన్ 23, ప్రభాతవార్త : కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో డీసీసీ పిలుపుమేరకు ఆదివారం మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్‌లు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు రైతులకు రుణమాఫీ చేస్తామని 5సంవత్సరాలు కాలయాపన చేశాయన్నారు. రైతుల రుణమాఫీ పై కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం ఆగస్టు 15లోపు రూ. 2లక్షలు రైతు రుణమాఫీ చేసే విధంగా విదిశిధానాలను రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె శంషుద్దీన్, ఎస్‌డి చాంద్‌పాషా, భూక్యా బాలునాయక్, బానోత్ కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ రెండు కళ్ళు

కారేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త : అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ 2కళ్ళు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీనునాయక్ ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లి మండలం చిమ్మాతండాలో ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇప్పటివరకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నదన్నారు. మహిళలకు బస్సు ఫ్రీ, రూ. 500లకే గ్యాస్, రైతుబంధు సాయం, 200ల యూనిట్ల వరకు ఉచిత కరెంట్ వంటి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. అదే విధం గా రైతుల కోసం ఎరువులు, విత్తనాలు సైతం సొసైటీలలో అందుబాటులో ఉంచారని, రైతులకు ఒకేసారి రూ. 2లక్షలు రుణమాఫీ చేయడానికి ప్రణాళికలు కూడా రూపొందిస్తుందన్నారు. ఆగస్టు 15నాటికి రైతు రుణమాఫీ సైతం పూర్తి అవుతుందన్నారు. ఇంకా జూలై 1 నుంచి మహిళ లకు రూ. 2,500లు ఇచ్చే కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు.

### మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



కారేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త : కారేపల్లి మండలంలో మృతుల కుటుంబాలకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం పరామర్శించారు. విశ్వనాధపల్లిలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, అత్తయ్య వడ్డే తులిశమ్మ సంస్మరణ కార్యక్రమానికి హాజరై తులిశమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్, పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ అధ్యక్షులు బానోత్ హీరాలాల్, నాయకులు మేదరి వీరప్రతాప్ (టోనీ) బానోత్ దేవ్లానాయక్,ఎండీ యాకూబ్బి, తోటకూరి రాంబాబు, వడ్డే అనంతయ్య, వేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



పెనుబల్లి, జూన్ 23, ప్రభాతవార్త

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధి అవకాశాలు వాటి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు సత్తెనపల్లి నరేష్, జిల్లా కమిటి సభ్యులు భూక్య ప్రసాద్, పెనుబల్లి మండల అధ్యక్షులు కె. అప్పారావు పాల్గొని గ్రామంలోని సమస్యలపై చర్చించారు. నిరుద్యోగ యువత గ్రామాలలో డిగ్రీల, పీజిలు చేసి ఉద్యోగవకాశాల్లేక వ్యవసాయ కూలీల పనులకు, ఉద్యోగాలు రాక వస్తాయనే నమ్మకాన్ని కోల్పోయి వివిధ రకాల వ్యసనాలకు అలవాడు పడి వారి జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి ఇస్తానని చెప్పి కానీ మూడో సారి అధికారంలోకి వచ్చిన ఇంత వరకు ఎటువంటి ఉద్యోగ ఉపాధి కల్పనకి ఆలోచించే ప్రసక్తే లేకుండా పోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం ఇస్తానన్న నిరుద్యోగ భృతిని వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాలను హెచ్చరించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాస్టళ్ళ మంజూరుకు కృషిచేస్తా

## - ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

కల్లూరు, జూన్ 23, ప్రభాతవార్త

కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలుర, బాలికల హాస్టళ్ళ కొరకు కళాశాల అభివృద్ధి కమిటి మెంబర్ (సిడిసి) పసుమర్తి చందర్‌రావు ద్వారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు, సిబ్బంది సత్తుపల్లి నియోజవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌లను కలిసి హాస్టల్స్ మంజూరు కొరకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ కల్లరు మండలంలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మండల ప్రజల చిరకాల ఆకాంక్ష మేరకు వారి విన్నపం నెరవేరుస్తామని, హాస్టల్ ఏర్పాటుకు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి దంపతులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం బోకేతో, శాలువాతో సత్కరించారు.



## ఉపాధ్యాయ వృత్తిని సమర్ధవంతంగా

# విధులు నిర్వర్తించినప్పుడే ప్రజల్లో గుర్తింపు

## - వీడ్కోలు సభలో పలువురు వక్తలు

తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త





సమాజంలో గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వృత్తిని సమర్ధవంతంగా విధులు నిర్వర్తించినప్పుడే ప్రజలు గుర్తిస్తారని, అలాంటి వారిలో అన్నారుగూడెం నుండి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు తోపాటు మరో ఐదుగురు ఉపాధ్యాయులు గుర్తింపు పొందారని పలువురు కొనియాడారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా అన్నారుగూడెం నుంచి వివిధ పాఠశాలలకు ఉపాధ్యాయులు బదిలీ అయిన సందర్భంగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కలిసి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కొంత మంది ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చామా, విధులు ముగించుకుని వెళ్ళామా అన్నట్లు ఉంటారని మరి కొందరు తమకందుతున్న వేతనం తగ్గట్టు విద్యార్థులకు బోధిస్తున్నామా లేదా అనే ఆలోచనతో విధులు నిర్వర్తిస్తారని అలాంటి వారిలో ఈ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఆ కోవకే వస్తారని గుర్తు చేశారు. కొన్ని సందర్భాల్లో కొంత మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని, అటు ప్రజలకు, ఇటు ఉపాధ్యాయ వృత్తికి తీరని నష్టం కలిగిస్తుందనే విషయాన్ని ఉపాధ్యాయులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అన్నారుగూడెం పాఠశాలను ఉపాధ్యాయులు గ్రామస్థుల సహకారంతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దడంలో సఫలీకృతులయ్యారని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో జంతు వృక్ష శాస్త్ర ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు తన వంతు కర్తవ్యంగా సేవా కార్యక్రమాలతో పాటు పాఠశాల అభివృద్ధిలో కీలకంగా మారారని, ఆయన ఎక్కడ ఉన్న పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. సన్మాన గ్రహీతల్లో ఒకరైన మాదినేని నరసింహారావు మాట్లాడుతూ పదమూడు సంవత్సరాల పాటు అన్నారుగూడెం పాఠశాలలో పనిచేశానంటే సహచర ఉపాధ్యాయులు, గ్రామస్థుల సహకారం వల్లే సాధ్యపడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, ఆపద వెంకట రామారావు, పొన్నం కృష్ణయ్య, దుగ్గిన్ని వెంకటయ్య, షేక్ యాకుబ్ పాషా, మారెళ్ళ దేవేందర్, టి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఋణమాఫీ ప్రకటన పట్ల హర్షం

తల్లాడ, జూన్ 23, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయల ఋణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆగస్టు 15 నాటికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడానికి ఏర్పాట్లు జరుగుతుండగా ఆదివారం మండల కాంగ్రెస్ కమీటి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. స్థానిక రింగ్ రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ అధ్యక్షతన కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దుండేటి వీరారెడ్డి, మూకర ప్రసాద్, గోవిందు శ్రీనివాసరావు, ఎర్రి నరసింహారావు, ఎర్రి కృష్ణారావు, పొన్నం కృష్ణయ్య, తాళ్ళ జోసెఫ్, కటికి కాంతారావు, కోసూరి వెంకటేశ్వర్లు,



పూనాటి పిచ్చయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# స్నేహితుడి కుటుంబానికి పూర్వవిద్యార్ధుల ఆర్ధిక సహాయం



పెనుబల్లి, జూన్ 23, ప్రభాతవార్త

మృతిచెందిన తమ స్నేహితుడి కుటుంబానికి మండల పరిధిలోని వియం. బంజర్ ఉన్నత పాఠశాలలో 1988-89వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం రూ. 56 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన కుంభగిరి దాసు (51) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆ కుటుంబానికి పూర్వ విద్యార్థులంతా కలిసి సేకరించిన రూ. 56 వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో టి. సత్యనారాయణ, నాళ్ళ నాగేశ్వరరావు, చలమాల విఠల్‌రావు, డేవిడ్, మరీదు దాసు, పరిమి రాఘవ, కుమార్, మిద్దే స్వామి, యలమంచిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# యోగా మాస్టర్ రామకృష్ణకు సన్మానం



పెనుబల్లి, జూన్ 23, ప్రభాతవార్త

ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్, ఇండియన్ యోగా థెరపిస్ట్ అసోసియేషన్ అంతర్జాతీయ యోగా దినోత్సవం దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా ప్రతి జిల్లా నుండి యోగా శిక్షకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులగా యోగాచార్యులు సిద్ది రాములు, యోగాచార్యులు రవి కిషోర్ పాల్గొనగా, పిల్లలకు స్టేట్ లెవెల్ కాంపీటిషన్ నిర్వహించారు. వివిధ గ్రామాలలో ఉచిత యోగా శిక్షణా తరగతులు నిర్వహించినందుకు గాను, అనేక మందికి యోగా థెరపి ద్వారా అనారోగ్య సమస్యలు తగ్గించినందుకు గాను వియం. బంజర్ గ్రామానికి చెందిన యోగా మాస్టర్ రామకృష్ణను ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ వారు ప్రశంసాపత్రంతో సత్కరించారు. కాంపీటీషన్‌లో వియం. బంజర్‌కు చెందిన యోగా స్టూడెంట్స్ అబ్బాస్, అక్షయ గోల్డ్ మెడల్, చింతకింద డార్మిళ, కళ్యాణిలు సిల్వర్ మెడల్స్ సాధించారు.

# కళాభారతిలో "సర్వమాధురి" ఆత్మీయ సమావేశం






### హాజరైన ఎమ్మెల్యే డా. రాఘుమయి

సత్తుపల్లి, జూన్ 23, (ప్రభాతవార్త):
సత్తుపల్లి కళాభారతిలో స్వర్ణమాధురి గ్రూప్ ఆత్మీయ సమావేశం ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల వ్యవస్థాపకులు బొంతు ఉమా మహేశ్వరరావు, ఈ సంస్థ అధ్యక్షులు ఎంవిఆర్ చౌదరి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లోని స్వర్ణమాధురి గ్రూప్‌ను 2001లో స్థాపించి ఈ గ్రూప్‌లో చేరిన మహిళలతో హిందూ భక్తి గీతాలతో ఈ గ్రూప్ దినదినాభివృద్ధి చెందుతూ వస్తుంది. గ్రూప్ ఎడ్వైన్‌గా సుగంధం రాంబాబు ఆధ్వర్యంలో మహిళలు అత్యధికంగా గ్రూప్‌లో చేరి తమ హిందూ భక్తి గీతాలను పొందు పరుస్తూ అందరినీ అలరించే విధంగా స్వర్ణమాధురి గ్రూప్ అభివృద్ధి చెందుతూ వస్తుంది. రెండు రాష్ట్రాల్లో ప్రతి మూడు నెలలకొకసారి ఈ గ్రూప్‌లో ఉన్నటువంటి మహిళలతో ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అధ్యక్షులు ఎంవి. చౌదరి, బొంతు ఉమా మహేశ్వరరావు, సుగుందం రాంబాబులు తెలిపారు. సత్తుపల్లి కళాభారతిలో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానందల్లు స్వర్ణమాధురి గ్రూప్‌లోని మహిళా గాయినులు పాడిన పాటలు భక్తి పరవశంగా ఉన్నాయని స్వర్ణగ్రూప్ సభ్యులందరినీ ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణమాధురి గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు బొంతు ఉమా మహేశ్వరరావు, గ్రూప్ అడ్వైన్ సుగంధం రాంబాబు, అ ధ్యక్షులు ఎంవిఆర్ చౌదరిలను ఎమ్మెల్యే డా. రాఘమయి దయానందల్లు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానందల్లు స్వర్ణమాధురి గ్రూప్ సభ్యులు నరుకుళ్ల రాజేశ్వరి అప్పారావు, రావి లీలావతి, నాగేశ్వరరావు, కొలపనేని భవానీ ధనుంజయ్, జువ్వాజి అమరావతి భద్రంలు, కళ్లపల్లి శివరంజనీలు ఘనంగా సన్మానించారు. ఇరు రాష్ట్రాల నుండి వచ్చిన స్వర్ణమాధురి గ్రూప్ మహిళా గాయినులందరికీ భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది.

## సత్తుపల్లిలో వర్షం -25 వేల టన్నుల బొగ్గు - లక్ష క్యూ.మీ. మట్టికి అంతరాయం





సత్తుపల్లి, జూన్ 23, (ప్రభాతవార్త):
సత్తుపల్లిలో శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు కురిసిన అకాల వర్షం ప్రభావం మూలంగా జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీల్లోకి వర్షపునీరు చేరడంతో బొగ్గు వెలికితీయడానికి మరియు ఓబి మట్టి తీతకు తీవ్ర అంతరాయం కలిగింది. రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు ఉరుములు, మెరుపులతో కురిసిన ఈ వర్షం ప్రభావంగా పై ఓసీలలో 25 వేల టన్నుల బొగ్గు మరియు లక్ష క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ మట్టికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షపునీరు గనుల్లోకి చేరడం మూలంగా వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. గనుల్లో చేరిన వర్షపునీటిని మోటర్ల ద్వారా వెలికి తీసే విధంగా చర్యలు తీసుకున్నట్లు జేవీఆర్ మరియు కిష్టారం ఓసీల ప్రాజెక్టు అధికారులు ఎన్‌వి. ఆర్ ప్రహ్లాద్, ఎంవి. నర్సింహారావులు తెలిపారు ఆదివారం నుండి యదావిధిగా బొగ్గు తీయడానికి కార్మికులు నిమఘ్నమయ్యారని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరిన చుక్కల దుప్పి

### వైద్యం అందించి అటవీశాఖ అధికారులకు అప్పగింత



సత్తుపల్లి, జూన్ 23, (ప్రభాతవార్త):
అడవిలో నుండి చుక్కల దుప్పిని కుక్కలు తరమడంతో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆదివారం చేరుకుంది. ఆకస్మికంగా చేరుకున్న ఈ చుక్కల దుప్పిని చూసి కార్యాలయంలో ఉన్న ప్రజలు సైతం అవాక్కై దాన్ని పట్టుకొని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. కార్యాలయంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా.మట్టా దయానందల్లు చుక్కల దుప్పిని చూసి వెంటనే పశువైద్యులకు సమాచారం ఇవ్వడంతో మెడ దగ్గర కుక్క కాటు వేయడంతో రక్త స్రావం కావడం చూసి వైద్యులు చికిత్స అందించడం జరిగింది. అనంతరం దుప్పిని ఫారెస్టు రేంజ్ అధికారి స్నేహలతకు,ఫారెస్టర్ నర్సింహా,, గార్డ్ వెంకటేశ్వర్లు అప్పగించడంతో వారు సమీపంలోని అర్బన్ పార్కులో వదిలిపెట్టడం జరిగింది. గతంలో కూడా కుక్కల భారిన పడి జనావాస ప్రాంతంలోకి ఇదే తరహాలో దుప్పులు పలు సార్లు రావడం సమాచారం తెలుసుకొని ఫారెస్టు అధికారులు వైద్యం అందించి అనంతరం పార్కులో వదిలేయడం జరుగుతూ వస్తుంది. ఒకొక్క సారి కుక్కల భారిన పడి మృత్యువాతపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. అదృష్టవశాత్తు ఈ రోజు ఈ దుప్పి ప్రజల మధ్యకు రావడంతో అది బ్రతికి మరలా అడవిలోకి వదలడం జరిగింది.

## రిజర్వేషన్ ప్రకారం పదోన్నతులు కల్పించడం లేదు

మిర్యాలగూడ, జూన్ 23 (ప్రభాతవార్త)
రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు అడక్వాసిప్రకారం పదోన్నతులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ సక్రమంగా అమలు చేయడం లేదని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌మాలోతు దశరథనాయక్, బిసి ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్‌లు ఆరోపించారు. ఉమ్మడి నల్లగొండజిల్లాలోని వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చేటప్పుడు అడక్వాసి ప్రకారం పదోన్నతులుఇవ్వాల్సి ఉండగా కొన్ని సబ్జెక్టుల్లో అడక్వాసి ప్రకారం భర్తీ అయిందని జీరో చూపుతుండగా మరికొన్ని సబ్జెక్టుల్లో అడక్వాసి ప్రకారం పదోన్నతులుఇవ్వడం లేదన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి



నేలకొండపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త):
బిజేపి పార్టీ బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. భారతీయ జన్‌సంఘ్ వ్యవస్థాపకుడు, భారతదేశం తొలి పరిశ్రమల శాఖ మంత్రి స్వర్గీయ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం కొత్తకొత్తూరు గ్రామం నందు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుధాకర్ మాట్లాడుతూ అఖండ భారత్‌ను ఐక్యం చేయడమే లక్ష్యంగా పని చేసిన గొప్ప వ్యక్తి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు, బిజెపి మండల యువమోర్చా అధ్యక్షుడు తోగాటి నాగాచారీ, యువమోర్చా నాయకులు కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, బిజెపి నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు, వి.ప్రసాదు పాల్గొన్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



నేలకొండపల్లి, జూన్ 23 (ప్రభాతవార్త):
ఈ నెల 24,25వ తేదీలలో బోదులబండ గ్రామం నందు జరుగనున్న సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. సిపిఎం పార్టీ నాయకుడు, అమరజీవి కట్టెకోల పెద్ద కోదండం 40వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం బోదులబండ గ్రామం నందు సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణా తరగతుల కోసం ఆయన ఏర్పాట్లను పర్యవేక్షించారు. రెండు రోజుల పాటు జరుగనున్న రాజకీయ శిక్షణా తరగతులలో సిపిఎం పార్టీ సభ్యులకు సైద్దాంతిక రాజకీయ చైతన్యం పట్ల అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి సభ్యుడు రాజకీయ సైద్దాంతిక అవగాహన పెంపొందించుకోవడం ద్వారా వర్గ పోరాటాలను ముందుకు నడిపించాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై నిత్యం అధ్యయనం చేస్తూ పోరాటాలు రూపొందించాలన్నారు. రానున్న కాలంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సమస్యల పై ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు సిపిఎం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు రాజకీయ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ సభ్యులు అందరూ ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కట్టెకోల వెంకన్న, వెంకటేశ్వర్లు, స్టాలిన్, అనంతు ఎల్లయ్య, సీతారాములు, చింతలపాటి భాస్కర్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# సంవత్సరంలోపే అన్ని సమస్యలకు పరిష్కారం


**అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు**

**ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో మంత్రికి పాలాభిషేకం**



**ఖమ్మం రూరల్, జూన్ 23, ప్రభాతవార్త:** రాబోయే సంవత్సరంలోపే పాలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండల పర్యటనలో భాగంగా కైకొండాయిగూడెం, టీఎన్జీవోస్ కాలనీ, సాయిగణేష్‌నగర్, సాయిప్రభాత్‌నగర్, నాయుడుపేట, ఆరెంపుల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన తనను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో న్యాయం జరగలేదని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని పేదవారి ప్రభుత్వం తెచ్చుకున్నారని తెలిపారు. ఆసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అందరికి న్యాయం చేస్తామని చెప్పానని తప్పకుండా రాబోయే సంవత్సరం లోపే నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలంటిని పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో పేదలకు ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదని తెలిపారు. తమ హయంలో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. లింక్‌రోడ్లన్నీ పూర్తి చేయిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చేయాలనే సంకల్పంతో రాబోయే రెండు నెలల్లోనే 31వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయబో తున్నామని మరోమారు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల కాకిగోలను తలదన్నే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. గత ప్రభుత్వంలో 7లక్షల కోట్ల అప్పులు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిపోయి కొట్టుకుపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టాల్సి వస్తుందని తెలిపారు. అదే విధంగా నాయుడుపేట గ్రామంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో బండి జగదీష్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మోడీ ... కార్పొరేట్ల కాపలాదారు

**-దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలు**

**-కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలకులు**

**-ఎర్రజెండాలే అండగా, దండా**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**

**సారపాక, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ కార్పొరేట్ల కాపలాదారుడిగా మారారని, మత విద్వేషాలకు కేంద్ర బిందువైన బీజేపీ చేతిలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక తాళ్లగొమ్మూరులో ఏఐటీయూసీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా 2వ మహాసభ కదారు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సభా ప్రాంగణంలో ఏఐటీయూసీ జెండాను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఎగురవేశారు. అనంతరం అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ .. ప్రధాని మోడీకు కార్మికులంటే చులకన భావమని, అందుకే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం రాకమునుపే ఏఐటీయూసీ కార్మిక సంఘం ఉందని, ఆనాటి నుంచి నేటి వరకు కార్మికుల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. హక్కుల సాధన కోసం కార్మిక లోకం నిప్పుకణికలై పోరాటాలు చేయాల్సిన తరుణం మరోసారి ఆసన్నమైందని అన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టి బీజేపీ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను వేలం వేసేందుకు కుట్రలు ఏస్తుందని, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ కేంద్రంగా ఇందుకు కుట్రలు జరుగుతున్నాయని, దీనిని తిప్పికొట్టాలని అన్నారు. చట్టసభల్లో వందల కోట్లకు అధిపతులు, నేరగాళ్ళు ఉన్నారని, ధనవంతులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారని అన్నారు. సంఘాలు పెట్టుకునే అవకాశం, నిరసనలు తెలిపే హక్కు మాయమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మిక సంఘాలే లేకుండా చేసే ప్రయత్నాలు చేశారన్నారు. ఎర్రజెండాలు నిరంతరం కార్మికులకు అండగా ఉంటాయని, కానీ ఆ జెండాలన్ని ఒక్క తాటిపైకి వచ్చి ఏక జెండాగా మారాలని, అప్పుడే మనం అనుకున్న రాజ్యస్థాపన జరుగుతుందని అన్నారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య మాట్లాడారు. బొగ్గు పరిశ్రమపై ఆధారపడి లక్షలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, పాలకుల వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యాల విశ్వనాథం, బీకేఎంయు జిల్లా అధ్యక్షుడు రేసు ఎల్లయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా, లక్ష్మీకుమారి, శ్రామిక మహిళాఫోరం రాష్ట్ర నాయకురాలు సీ. హెచ్.సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహావచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు**

**వార్డెన్‌కు అదనపు కలెక్టర్ వార్నింగ్**

**ఖమ్మం, జూన్ 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం ఎన్ఎస్పీ క్యాంపు రోడ్‌లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర బిసి ఆనందనిలయం వసతి గృహాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలు వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్‌హాల్, కిచెన్‌లను పరిశీలించారు. స్టోర్స్‌లో వంట సామాగ్రిని పరిశీలించారు. కూరల్లో వాడే కారంను పరిశీలించి శాంపిల్ తీసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను, మెనూను అడిగి తెలుసుకు న్నారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. సరిపోను వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతి గృహ విద్యార్థులతో భోజనం, చదువు, ఏవైనా సమస్యలు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మంచాలు వెనుక భాగంలో బయట ఉండడాన్ని గమనించి వార్డెన్‌ను మందలించారు. మరమ్మత్తులు ఉన్న మంచాల మరమ్మత్తులు చేపట్టాలని, పనికిరాని వాటిని స్క్రాప్‌గా తీసివేయాలన్నారు. బయటి వ్యక్తులను హస్టల్లోనికి అనుమతించరాదని తెలిపారు. నిర్వహణ లోపాలను సహించేది లేదని అదనపు కలెక్టర్ అన్నారు.

## పర్ణశాలలో నీటమునిగిన నారచీరల ప్రదేశం

**-భారీ వర్షానికి సీతవాగులో చేరిన వర్షపు నీరు**

**-నారచీరల ప్రదేశాన్ని తిలకించకుండానే వెను తిరిగిన భక్తులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల వద్ద సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీట మునిగింది. శనివారం రాత్రి సమీప ఛత్తీస్‌ఘడ్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో వర్షపు నీరు సీతవాగులో ప్రవేశించి సీతవాగు ఉధృతి పెరిగింది. దీంతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం, పక్కనే సీతమ్మవారి విగ్రహం, శ్రీరాముని రాతి సింహాసనం నీట మునిగాయి. పర్ణశాలకు వచ్చిన భక్తులు సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని తిలకించడానికి ఆ ప్రదేశానికి వెళ్ళినప్పుడు ఆ ప్రదేశం అంతా నీటిలో మునగడంతో వెను తిరిగారు. గత రాత్రి ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలో భారీ వర్షం పడింది. సీతమ్మవారి నారచీరల ప్రదేశం వద్ద ఉన్న సూర్పనక్క చెట్టు ప్రాంతం, పలు దుకాణాల సముదాయాల్లో వాగులో నీరు చేరింది.